విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

శనివారం 09 నవంబర్ 2024 | 8 పేజీలు

కలెక్షన్లు నిల్

మూసివేత దిశగా సినిమా థియేటర్లు

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ఒకప్పుడు సినిమా అంటేనే వినోదం సగటు పేదల నుండి ధనవంతుల వరకు సినిమానే వినోద సాధనం. అప్పట్లో సినిమా రిలీజ్ అవుతుందంటేనే పండుగ వాతావరణం నెలకొనేది. తమతమ హీరోల సినిమాలను వెంటనే చూడాలని టికెట్ ధరకు రెట్టింపు చెల్లించి అయినా సినిమా చూసేందుకు ప్రేక్షకులు ఎగబడేవారు. సినిమా రిలీజ్ అయిన నాలుగైదు వారాల తర్వాత గాని బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండల కేంద్రాలలోని థియేటర్లకు వచ్చేవి కావు. అయినప్పటికీ ప్రేక్షకులు ఆయా సినిమాల కోసం వేయికళ్లతో ఎదురుచూస్తూ ఉండేవారు. నిత్య కళ్యాణం పచ్చ తోరణంలా వెలిగిన థియేటర్లు వాటి వైభవాన్ని కోల్పోయి దీనస్థితిలో ఉన్నాయి. పెరిగిన ప్రసారమాధ్యమాలు రవాణా సౌకర్యాలతో ప్రేక్షకులు పట్టణ ప్రాంతాలకు వెళ్లి సినిమా చూసి రావడంతో ఇక్కడ ప్రదర్శింపబడుతున్న సినిమాలకు వచ్చే ప్రేక్షకులే కరువయ్యారు.ప్రభుత్వాలు థియేటర్లపై వినోదపు పన్ను ఇతరత్రా టాక్సు వేస్తుండటంతో హాలు నిర్వహణ చాలా కష్టమైపోయింది. పెద్ద హీరోల సినిమాలు బాగా కలెక్షన్లు రాబడతాయని ఆశతో ఎక్కువ ధర పెట్టి రిలీజ్ రోజునే సినిమాలు ప్రదర్శించిన యజమానులు లక్షలలో నష్టపోతున్నారు. సిబ్బంది జీతాలు హాలు నిర్వహణ, కరెంటు చార్జీలు తదితర ఖర్చులు భారీగా పెరిగిపోవడంతో థియేటర్లు నడపటం చాలా కష్టంగా మారింది. థియేటర్లు మూసివేత దిశగా యజమానులు మిగతా 2 లో ...

- **ఒకప్పుడు ప్రేక్షకులతో కళకళ**
- **నేడు కరెంటు బిల్లులు కట్టలేక విలవిల**
- **సిబ్బంది జీతాలకు సొంత డబ్బులే..**
- **ప్రాభవం కోల్పోతున్న సినిమా థియేటర్లు**

కోన ప్రభాకర్‌రావు విగ్రహ పుఃననిర్మాణంలో ఉద్రిక్తత

- టీడీపీ వైసీపీ నేతలు బాహాబాహి
- వైసీపీ దివ్యాంగుల జిల్లా అధ్యక్షుడు చల్లా రామయ్యకు గాయాలు
- దిమ్మెను తొలగించిన పోలీసులు
- టీడీపీ నాయకుల తీరుపై వైసీపీ నేతలు ఆగ్రహం

6 లో

-విశాలాంధ్ర, బాపట్ల

ఉపాధ్యాయుడి కీచకపర్వం

- నాల్గో తరగతి విద్యార్థినిపై అత్యాచారం
- ప్రకాశం జిల్లా కారుమంచిలో ఘటన
- విచారణ చేపట్టిన పోలీసులు, విద్యాశాఖ అధికారులు

వార్త మెయిన్‌లో

సమన్వయం చేయలేని సమన్వయకర్త ఎందుకు..

- నాడు కష్టపడిన కేడర్‌ను విస్మరిస్తే ఎలా?
- ఏకపక్ష ధోరణి సరికాదు : జనసైనికుల ఆగ్రహం
- నామన శివన్నారాయణ తీరు మార్చేకోవాలని సూచన
- అధినాయకత్వానికి ఫిర్యాదు

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : బాపట్ల నియోజకవర్గ జనసేన సమన్వయకర్త నామన వెంకటశ్రీవన్నారాయణ జనసేన నేతలను క్యాడర్‌ను సమన్వయం చేయలేకపోతున్నారని తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జనసేన పవన్ కళ్యాణ్ ధృడ సంకల్పంతో సమాజంలో మార్పుకు నాంది పలికి ప్రజలకు ప్రజాస్వామ్యబద్ధంగా పాలన అందించాలనే లక్ష్యంగా స్థాపించిన జనసేన పార్టీకి బాపట్ల నియోజకవర్గంలో ఎంతో మంది ఆకర్షితులయ్యారు. పార్టీలోని కేడర్‌ను సమన్వయం చేయలేకపోతున్నారని సొంత పార్టీలోనే క్యాడర్ విమర్శలు గుప్పిస్తున్నారు.

– జిల్లాలోకి బాపట్ల నియోజకవర్గంలో జనసేనకు అత్యధిక ఓటు బ్యాంక్ ఉంది. అత్యధిక విద్యావంతులు, పారిశ్రామికవేత్తలు జనసేన పార్టీని నడిపేందుకు సిద్ధంగా ఉన్నారు. బలంగా ఉన్న జనసేన పార్టీని నడిపించేందుకు మంచి సమర్ధత కలిగిన నాయకుడికి కేటాయించాలని పార్టీలోని పలువురు అధినాయకత్వం దృష్టికి తీసుకుని వెళ్లారు. ప్రస్తుతం ఉన్న సమన్వయకర్త నామన శివన్నారాయణ సమన్వయం చేయటం లేదని మార్పు చేస్తే జనసేనకు నియోజకర్గంలో మంచి పట్టు ఉంటుందని క్యాడర్ అభిప్రాయపడుతున్నారు.

– బాపట్లలో శ్రీవన్నారాయణ జనసేనలో ఉన్న పార్టీ క్యాడర్, ఆయా విభాగాల నాయకులను అందరినీ విస్మరించి సొంతగా కొంతమందిని ఏర్పాటు చేసుకుని కార్యక్రమాలు చేసుకుంటున్నారని ఆ పార్టీలోని నేతలే ఆరోపిస్తున్నారు. ఎన్నికల సమయంలో కష్టపడిన నాయకులను, క్యాడర్‌ను విస్మరించి నేడు కొత్త వ్యక్తులను తనతో తిప్పుకుంటున్నాడని నారాయణ నీకు ఇది తగునా సమన్వకర్తవి సమన్వయం చేయటం అంటే ఇదేనా అంటూ ఆ పార్టీ నేతలే విమర్శిస్తున్న పరిస్థితి ఏర్పడింది. శ్రీవన్నారాయణపై ఇప్పటికే జనసేన అధినాయకునికి పిర్యాదులు చేసినట్లు సమాచారం బాపట్లలో క్యాడర్‌ను అంతా సమన్వయం చేయకుంటే పలువురు నాయకులు, కార్యకర్తలు దూరం అయ్యే పరిస్థితి ఏర్పడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

జగన్ నోరు అదుపులో పెట్టుకో

- రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది..
- వైసీపీకి 11 సీట్లు ఇచ్చిన జగన్‌లో మార్పు లేదు..
- ప్రతి టీడీపీ కార్యకర్త సభ్యత్వం తీసుకోవాలి
- ఏపీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రభుత్వ అధికారులపై వైసీపీ అధినేత జగన్ నోరు అదుపులో పెట్టుకోనీ మాట్లాడాలని లిపిపీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ మరియు ప్రకాశం జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీలి హెచ్చరించారు.నిన్న జగన్ మళ్ళీ వైసీపీ అధికారంలోకి వస్తే అధికారులను ఎదో చేస్తామని బెదిరింపులకు పాల్పడటం సిగ్గుచేటన్నారు. వైసీపీ పార్టీ మళ్ళీ అధికారంలోకి రావటం అనేది ఓ కలగానే మిగులుతుందని అన్నారు. మొన్నటి సార్వత్రిక ఎన్నికలో వైసీపీ 11 సీట్లకే పరిమిత్తం చేసిన జగన్ సిగ్గు రాలేదని విమర్శించారు. వైసీపీ సోషల్ మీడియా సైకోలు సొంత తల్లి, చెల్లినీ అసభ్యంగా వేదిస్తే జగన్ పైశాచిక ఆనందం పొందారని అలాంటి నీచమైన వ్యక్తి జగన్ అన్నారు. సీఎం చంద్రబాబు కన్నెర్ర చేస్తే జగన్ రాష్ట్రంలో తిరగలేడని అన్నారు.సీఎం చంద్రబాబు స్కిల్ డెవలప్మెంట్ స్కీమ్ లో ఎటువంటి అవినీతి పాల్పడకపోయిన కావాలానే కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడి సీఎం చంద్రబాబునీ అరెస్ట్ చేసిన వ్యక్తి జగన్ అన్నారు. గత ప్రభుత్వం ప్రతి శాఖలో అవినీతి, అక్రమాలకి వైసీపీ నేతలు పాల్పడ్డారని త్వరలో వాటి అన్నిటిని బయట పెట్టి వైసీపీ నేతలను జైలుకి పంపటం కాయం అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కొరకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, నారా లోకేష్ బాబు కష్టపడుతుంటే జగన్ ఓర్చుకోలేక ఉన్నారని అన్నారు. జగన్ సీఎం పదవి పొయ్యాక పిచ్చి పట్టి మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం పాలన మారిన కొంతమంది అధికారులు గత ప్రభుత్వం వాసనను వదల్లేదని తీరు మార్చుకోవాలని సూచించారు. గత వైసీపీ ప్రభుత్వంలో టీడీపీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వారిని వదిలేది లేదని అన్నారు.సీఎం చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంతో పాటు ప్రతి కూటమి కార్యకర్తకి అండగా ఉంటుందని తెలిపారు. ప్రతి టీడీపీ కార్యకర్త టీడీపీ సభత్వం తీసుకోవాలన్నారు. ప్రమాద సమయంలో సభ్యత్వం కార్యకర్తకి అండగా ఉంటుందని అన్నారు.

చెరువుల ఆధునీకరణ పనులకు అంచనాలు : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : జిల్లాలో వున్న మేజర్, మైనర్ ఇరిగేషన్ చెరువుల ఆధునీకరణ పనులకు సంబంధించి సమగ్ర నివేదికతో పాటు ఎస్టిమేషన్స్‌ను తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా, ఇరిగేషన్ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశమై జిల్లాలో సాగునీటి చెరువులు, కాలువల పరిస్థితులు, జిల్లాలో చేపట్టిన సాగునీటి చెరువులు, కాలువల ఆధునీకరణ పనుల పురోగతిపై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన చెరువులు, కాలువల ఆధునీకరణ పనులను సత్వరం పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. మండలాల వారిగా మేజర్, మైనర్ ఇరిగేషన్ చెరువులు, ఆధునీకరణ పనులకు సంబంధించి సమగ్ర నివేదికతో పాటు ఎస్టిమేషన్స్‌ను తయారు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలో త్వరలో చేపట్టనున్న సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలకు సంబంధించి ముందస్తు చర్యలు జాగ్రత్తగా చేపట్టాలన్నారు. ఇరిగేషన్ శాఖ ఎస్.ఈ వరలక్ష్మి, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

అక్రమంగా గోవులను తరలిస్తున్న కంటైనర్ స్వాధీనం

విశాలాంధ్ర-బేస్తవారిపేట : అక్రమంగా గోవులను తరలిస్తున్న కంటైనర్ ను బీజేపీ నాయకులు శుక్రవారం అర్ధరాత్రి బేస్తవారిపేటలో అడ్డుకున్నారు. కృష్ణా జిల్లా హనుమాన్ జంక్షన్ నుంచి అనంతపురంకు కంటైనర్‌లో అక్రమంగా గోవులను తరలిస్తున్నారనే సమాచారంతో గురువారం అర్ధరాత్రి కంభం మండలం బీజేపీ నాయకులు బేస్తవారిపేట మండలంలోని చింతలపాలెం గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై కంటైనర్ ను అడ్డుకున్నారు. అనంతరం వారు బేస్తవారిపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్ఐ రవీంద్రారెడ్డి కంటైనర్ ను స్వాధీనపరుచుకొని కంభం మార్కెట్ యార్డుకు తరలించారు. అనంతరం అక్కడనుండి గోవులను గోశాలకు తరలించినట్లు సమాచారం. గోవుల కంటైనర్ ను స్వాధీనం చేసుకొని, డ్రైవర్, క్లీనర్‌తో పాటు మరో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

జడ్పీహెచ్ఎస్‌లో ఆకస్మిక తనిఖీ

ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ ప్రతాప్ రెడ్డి

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండలంలోని పేర్నమిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ ప్రతాప రెడ్డి ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం మెనూ సక్రమముగా పాటిస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పెట్టే భోజనంను వారు తిని రుచిచూసి సంతోషం వ్యక్తం చేశారు. పాఠశాల పరిసరాల ప్రాంతాలను పరిశీలించారు ప్రధానోపాధ్యాయులు వి పార్వతి శాంతి ని అభినందించారు. సంతనూతలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గురుకుల పాఠశాల అంగన్వాడి కేంద్రాలలో విశిష్టతనికల్ ఈ కార్యక్రమంలో డిఎస్ఓ పద్మశ్రీ ఐసిడిఎస్ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ కే మాధురి సోషల్ వెల్ఫేర్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మణ్ నాయక్, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ జగన్నాధ రావు, ఫుడ్ ఇన్స్పెక్టర్ గుణ వంశీ, తూనికల కొలతల శాఖ ఇన్స్పెక్టర్లు రియాజ్, మోనోసిన్ సిడిపివోలు ఫణి రాజ్ కుమారి, ఇవాంజెలి, ఏపీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ డి నాగేశ్వరరావు, ఎంఈఓ డి వెంకట్ రెడ్డి వెంకా రెడ్డి, ఎస్ఎన్ పాడు స్కూల్ హెచ్.ఎం ప్రమోద, పేర్నమిట్ట హై స్కూల్ హెచ్ఎం వి పార్వతి శాంతి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

విశాలాంధ్ర-పీసీపల్లి : పిసిపల్లి మండలంలో రూ 80 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్ల పనులను స్థానిక శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి శుక్రవారం పరిశీలించారు. రోడ్ల నిర్మాణంలో నాణ్యతలో రాజీ లేకుండా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. నాణ్యత లేకుండా సీసీ రోడ్ల నిర్మాణం జరిగితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

మున్సిపల్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

వైసీపీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి డిమాండ్

విశాలాంధ్ర- ఒంగోలు : ఒంగోలు నగర పాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని వైసిపి జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఒంగోల్ కార్పొరేషన్ లో 125 మంది కార్మికులను అర్ధాంతరంగా విధులు నుండి తొలగించటాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. వీరలు 50 మంది ఆప్కాస్ ద్వారా చేరి పనిచేస్తున్నట్టు, 75 మంది కరోనా టైం లో ప్రాణాలు తెగించి ప్రజలకు సేవలు చేసిన వారు ఉన్నారన్నారు. ఇలాంటి వారిని తొలగించడం చాలా బాధాకరమని ఆయన తెలిపారు. శాలిచాలని జీతాలతో కార్పొరేషన్‌లో పనిచేస్తున్న వారిని అర్ధాంతరంగా పనిలోకి రాకుండా నిలిపివేయడం వల్ల వారి కుటుంబాలు వీధిన పడతాయి అన్నారు. ఒంగోలు కార్పొరేషన్ పరిధిలోని వైసిపి పార్టీ కార్పొరేటర్‌తో మాట్లాడి విధుల నుండి తొలగించిన కార్మికులకు మద్దతుగా నిలబడి వారి పోరాటాలకు మద్దతు ఇస్తామన్నారు. కార్మికులను తొలగించడం వలన నగరంలోని ఎక్కడ చెత్త అక్కడ పేరుకుపోయి నగరంలో సెండ్ చేసిన సమస్యలు ఏర్పడతాయని దీని వల్ల ప్రజలు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతారని తెలిపారు. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి మున్సిపల్ కార్పొ రేషన్‌లో తొలగించిన కార్యక్రమం కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని అన్నారు.

పట్టణ అభివృద్ధి కోసమే ఆక్రమణల తొలగింపు

ఎమ్మెల్యే కందుల వెల్లడి

విశాలాంధ్ర-మార్కాపురం : డివిజన్ కేంద్రమైన మార్కాపురం పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను నియంత్రించి మరోవైపు పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకే ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీలకు, వర్గాలకు రాజకీయాలకు అతీతంగా నిష్పక్షపాతంగా పట్టణంలో ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఇందులో ఎలాంటి వివక్షతకు తావు లేదని అన్నారు. ఆక్రమణల తొలగింపు వల్ల చిరు వ్యాపారులకు కొంతమేరకు ఇబ్బందులు తలెత్తినమాట వాస్తవమేనని, అయితే వారికి ప్రత్యామ్నాయ మార్గాలను కూడా అన్వేషించి చూపించడం జరుగుతుందని అన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యేగా ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేయకుండా నిరంతరం ప్రజాసేవ కొనసాగిస్తానని అన్నారు. మార్కాపురం త్వరలో జిల్లా కేంద్రం కానుండటంతో రోడ్లు విశాలంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందుకనుగుణంగానే అధికార యంత్రాంగం ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. పట్టణంలోని ప్రతి ఇంటికి సాగర్ జలాలను అందించాలన్న లక్ష్యంతో ఉన్నామని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలి

విశాలాంధ్ర-బేస్తవారిపేట : రైతులు పంటలను సాగు చేసే ముందు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారిణి వీవీ శేషమ్మ సూచించారు. మండలంలోని పెద్దఓబినేనిపల్లి, సలకలవీడు గ్రామాల్లో శుక్రవారం జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో ఉద్యాన పంటల సాగు, మేలైన యాజమాన్య పద్ధతులు, పరీక్షలపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శేషమ్మ మాట్లాడుతూ భూసార ఫలితాల ఆధారంగా యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడులు పొందాలని రైతులకు సూచించారు.

అబ్రహాం కుటుంబానికి కాంగ్రెస్ నేతల పరామర్శ

విశాలాంధ్ర-నాగులుప్పుగుండూరు : మండలంలోని ఉప్పుగుండూరు గ్రామానికి చెందిన కొలకలూరి అబ్రహాం కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన కుటుంబాన్ని పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు పరామర్శించారు. రాజ్యసభ మాజీ సభ్యుడు జేడీ.శీలం, ఆ పార్టీ సంతనూతలపాడు ఇన్చార్జ్ పాలపర్తి విజేష్ రాజ్‌లు శుక్రవారం ఉప్పుగుండూరులోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

అలంకార ప్రాయంగా సచివాలయ భవనం

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండల పరిషత్ కార్యాలయం సమీపంలో కొమరోలు-3 సచివాలయం భవనం కేవలం అలంకార ప్రాయంగా ఉంది. వైసీపీ ప్రభుత్వంలో కొన్ని లక్షల రూపాయల వ్యయంతో నిర్మించి తుది మెరుగులు కూడా దిద్దుకొన్న ఈ భవనం ఉపయోగంలోకి రాలేదు. కొమరోలు పంచాయితీ' కార్యాలయంలో నిర్మించిన సచివాలయం భవనంలోనే కొమరోలు సచివాలయం .1.2.3 సిబ్బంది అందరూ ఒకే చోట పని చేస్తున్నారు. ఆధార్‌కు సంబంధించిన కార్యక్రమాలు కూడా ఈ భవనంలోనే నిర్వహిస్తున్నారు. మరి కొమరోలు 3 సచివాలయం కోసం నిర్మించి ఉన్న భవనం ప్రారంభోత్సవం వైసిపి హయాంలోనే వైసిపి ప్రజా ప్రతినిధితో భవనం ప్రారంభోత్సవం చేపించినట్లు కూడా తెలిసింది. అయినప్పటికీ ఆ సచివాలయం భవనం ఎందుకు ఉపయోగం లోకి రాలేదో అర్థం కావడం లేదని పలువురు చర్చించుకుంటున్నారు. సిబ్బంది ఆ భవనంలో పనిచేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

కలెక్షన్లు నిల్

(మొదటిపేజీ తరువాయి)

ఆలోచన చేస్తున్నారు. ఒకరోజులో నాలుగు షోలు హౌస్ ఫుల్‌గా నడిస్తే నేడు కొత్తగా రిలీజ్ అయిన సినిమాకి కూడా ప్రేక్షకులు రాకపోవడంతో నిర్మాతలు డీలాపడిపోతున్నారు. ప్రస్తుత పరిస్థితులలో రోజులు నాలుగు షోలకి ఆటంకం లేకుండా ప్రేక్షకులు వస్తారని గ్యారంటీ లేదు నిర్మాతలు కూడా ప్రేక్షకులు వచ్చినప్పుడే సినిమాను ప్రదర్శిస్తూ రానప్పుడు థియేటర్ను మూసి వేస్తున్నారు. చిత్ర పరిశ్రమలో మా హీరో సినిమా అంత వసూలు రా పుట్టింది ఇండస్ట్రీ రికార్డు ఆ హీరో సినిమా అని డబ్బాలు పలికే నిర్మాతలు పరిస్థితిని ఆలోచించకపోవడం జాలి గొలిపి అంశం కత్తి మీద సాములా తయారైందని యజమానులు ఆందోళన చెందుతున్నారు.ఇప్పటికే పట్టణ ప్రాంతాలలో మండల ప్రాంతాలలో చాలావరకు థియేటర్లు ఆగిపోయాయి.ఎక్కడో కొన్ని చోట్ల మాత్రమే అతి కష్టం మీద థియేటర్లను నడుపుతున్నారు.

ఈ పరిస్థితికి ప్రధాన కారణం కొత్తగా రిలీజ్ అయిన సినిమాలు సైతం నెల రోజుల వ్యవధిలో ఓటీటీలో ప్రదర్శింపబడటమే. ఈ రోజున టీవీ లేని ఇల్లు కేబుల్ కలెక్షన్ లేని టీవీ ఏ గ్రామంలో కూడా లేదు.రోజు వివిధ ఛానల్లో పది సినిమాల వరకు ప్రదర్శింపబడుతున్నాయి.ఇంటి దగ్గర ఉండి వీటిని చూసే పిల్లలు మహిళలు వృద్ధులు ఇంకా థియేటర్కు వెళ్లాల్సిన అవసరం ఏముంది అని భావించడమే ఒక కారణం.ఇప్పుడున్న పరిస్థితుల్లో ఓటీటీలపై నియంత్రణ విధించే పరిస్థితులు ప్రభుత్వాల దగ్గర లేవు అలాగని థియేటర్లను ఆదుకునేందుకు కూడా ప్రభుత్వాలు ప్రయత్నాలు చేయకపోవడం శోచనీయం. ప్రభుత్వాలు చిత్ర పరిశ్రమకు వినోదపు పన్ను ఆపన్ను ఈ పన్ను అంటూ రాయితీలుస్తూ వారిని బాగానే చూసుకుంటుంది. అదేవిధంగా థియేటర్లకు కూడా ఎంతో కొంత సాయం చేసి ఆదుకోకపోతే థియేటర్ల నిర్వహణ కష్టమైపోతుందని యజమానులు ఆందోళన చెందుతున్నారు.

పరిస్థితులు ఇలాగే కొనసాగితే మన తర్వాతి తరం వారికి ఇది వరకు సినిమాలను థియేటర్లలో ప్రదర్శించే వాళ్ళు అప్పుడు మేమే వెళ్లి అక్కడ సినిమా చూసేవాళ్ళము అని చెప్పుకోవలసిన పరిస్థితులు ఎంతో దూరంలో లేవు.

గ్రామాల్లో జోరుగా పొగ నాట్లు

- కూలీలకు పెరిగిన డిమాండ్
- నారు మూట ధర రూ.5వేలు

విశాలాంధ్ర-కొండపి : స్థానిక కొండెపి పొగాకు వేలం కేంద్రం పరిధిలో రైతులు పొగనాట్లు వేయటం జోరు పెంచారు. గత నాలుగు సంవత్సరాలుగా పొగాకు పంటకు మంచి ధరలు లభించాయి. రైతులు మిగతా పంటలను తగ్గించుకొని పొగాకు పంటను సాగు చేస్తున్నారు. ఒక్కసారిగా రైతులు పొగాకు సాగు పెంచడంతో కూలీలకు సైతం డిమాండ్ పెరిగింది. పొగాకు పంటను తగ్గించుకొని రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని పొగాకు బోర్డు సిబ్బంది పదేపదే చెప్తున్నారు. అయినా రైతుల చెవికెక్కటం లేదు. కాగా గత నాలుగు సంవత్సరాలలో వచ్చిన పొగాకు లాభాలను చూసి రైతులు ఇబ్బడి ముబ్బడిగా పొగనాట్లు వేస్తున్నారు. దీంతో అమాంతం కూలి రేట్లు, పొగాకునారు ధరలు, బ్యారెన్ , పొలం కౌలు ధరలు పెరిగిపోయాయి . అయినా రైతులు వెనక్కి తగ్గకుండా పొగనాట్లు వేస్తున్నారు. దీంతో నారు మూట ధర ఒక్కసారిగా ఐదు వేల రూపాయలకు పెరిగిపోయింది. 5000 రూపాయలు ధర అయినా పొగనారు చిక్కటం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. బ్యారెన్ పొగాకు సాగు చేయాలంటే ఈ సంవత్సరం ఏడు లక్షల రూపాయలకు పైగా ఖర్చు అయ్యే పరిస్థితి ఉంది. అయినా రైతులు వెనకడుగు వేయకుండా గత పొగాకు ధరలను చూసి ఆశతో పొగాకు సాగు చేసుకుంటున్నారు.

రైతులు సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-దర్శి : దర్శి మండలంలో రైతులు రబి పంట కాలానికి సంబంధించి శనగ విత్తనాల సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వారు వి.బాలకృష్ణ నాయక్ అన్నారు. సమాంతపూడి రైతులకు సబ్సిడీ శనగ విత్తనాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి వి బాలకృష్ణ నాయక్ మాట్లాడుతూ గ్రామంలో సుమారు 81క్వింటాల శనగ విత్తనాలను సబ్సిడీపై ఇవ్వడం జరిగిందని అన్నారు. ఒక క్వింటా పూర్తి ధర 9400రూ. సబ్సిడీ 2350రూ. రైతు కట్టవలసినది 7050రూ రైతులకు అందించడం జరుగుతుందని అన్నారు. విత్తనాలు పొందిన ప్రతి ఒక్క రైతు రబీ కాలానికి సంబంధించి పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి స్థానిక గ్రామ వ్యవసాయ సహాయకులు డి.అరుణ పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యాలు మెరుగుపరచాలి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : విద్యార్థుల సామర్థ్యాలు ఉన్నతంగా పెంపొందేట్లు తీర్చి దిద్దాలని ఎంఈఓ-ఎమ్ జె ఇందిరా ప్రసాద్ అన్నారు. శుక్రవారం పుల్లల చెరువు బీసీ కాలనీ మెయిన్ స్కూల్ నందు ప్రాథమిక పాఠశాలను పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలను, వర్క్ బుక్‌లను రికార్డులను పరిశీలించడం జరిగింది. ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులకు సల హాలు, సూచనలు ఇవ్వడం జరిగినది. విద్యార్థుల సామర్థ్యాలు ఉన్నతంగా ఉండునట్లు వారిని తీర్చిదిద్దాలని వారిని కోరడం జరిగినది. అపార్ ఐ.డిని అందరు విద్యార్థులు కలిగి ఉండా లని అందుకొరకు కృషి చెయ్యాలని కోరటం జరిగినది. అపార్ను త్వరగా పూర్తి చేయాలని కోరటం జరిగినది. నాణ్యమైన మధ్యాహ్న భోజనంను విద్యార్థులకు అందించాలని సూచించటం జరిగినది. పాఠశాల పరిసరాలు, వంటగది పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని తన చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయునికి సూచించటం జరిగినది. ఈ కార్యక్రమంలో సి.ఆర్.పి. పాల్గొన్నారు.

వైష్ణవి భారత్ గ్యాస్ ఏజెన్సీ తనిఖీ

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండల కేంద్రంలో గల వైష్ణవి భారత గ్యాస్ ఏజెన్సీని ఇన్చార్జి తహసీల్దార్ ఆర్.శ్రీకాంత్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దీపం పథకం(2) ఈ కేవైసీ, బుకింగ్, డెలివరీ, ఆధార్ అనుసంధానం, గురించి పరిశీలించి తగు సూచనలు చేశారు. అర్హులైన దీపం పథకం లబ్ధిదారులకు సిలిండర్లో ఇచ్చేందుకు ముందుం డాలన్నారు. ఎంఆర్ఐ పివిఎస్ఆర్ మూర్తి, వీఆర్వో సిహెచ్ బ్రహ్మ తేజ, గ్యాస్ నిర్వాహకులు బొల్లెపల్లి హనుమంతరావు, గోపి. ప్రేమ్, నాగూర్ మీరావలి పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలను పూర్తి చేయాలి

విశాలాంధ్ర-మరిపూడి : గృహ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా హౌసింగ్ పీడీ పెరుగు శ్రీనివాస ప్రసాద్ సిబ్బందికి సూచించారు. మర్రిపూడి మండలంలోని పలు గ్రామాల్లో పిడి గృహ నిర్మాణాలను శుక్రవారం పరిశీలించారు. కొన్ని లేఔట్లను పరిశీలించి గృహ గృహ నిర్మాణ లబ్ధిదారులతో మాట్లాడారు. సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొండపి సబ్ డివిజన్ డి ఈ సత్యనారాయణ హౌసింగ్ ఐ.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపుపై దాడి

విశాలాంధ్ర-కంభం : కంభం పట్టణంలో అక్రమంగా నిర్వహిస్తున్న ఓ బెల్ట్ షాపుపై ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి శుక్రవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఊస శ్రీకాంత్ అనే వ్యక్తి వద్ద నుండి 10 క్వార్టర్ 180 ఎంఎల్, మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకొని ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సందర్భంగా ఇన్స్పెక్టర్ కొండారెడ్డి మాట్లాడుతూ ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహించినా, అక్రమంగా మద్యం తరలించినా, అక్రమంగా మద్యం కలిగి ఉన్నా, అమ్మినా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ వారికి వెంటనే సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

కన్నతల్లిని బస్టాండ్లో వదిలిన కుమార్తె

విశాలాంధ్ర-అర్ధవీడు : గత కొన్ని రోజులుగా కంభం యశస్విని హాస్పి టల్ ఎదురుగా ఒక వృద్ధురాలు నడవలేని స్థితిలో ఉండడం స్థానికులు గమనించి ఆమెను ఆరా తీయగా ఆమెది అర్ధవీడు మండలం యాచవరం గ్రామమని చెప్పింది. కంభం బస్టాండ్లో తన కూతురు వదిలిపెట్టి వెళ్లిందని చెప్పడంతో అక్కడున్నవారు కన్నతల్లిని ఈ విధంగా రోడ్డుపై వదిలేసిన కూతురికి తగిన బుద్ధి వచ్చేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ వారికి సమాచారం అందించారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఉప్పలపాడు విద్యార్థులు

విశాలాంధ్ర-కొండపి : ఎస్‌జిఎఫ్ఐ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు మండలంలోని ఉప్పలపాడు జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.సుసన్న కుమార్ శుక్రవారం తెలిపారు. జిల్లా కేంద్రంలోని డిఆర్ఆర్ఎం హైస్కూల్లో గురువారం జరిగిన అండర్ 14 బాల బాలికల కబడ్డీ విభాగంలో కె.రేష్మ సిహెచ్ పుష్ప బిందు పాల్గొని ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు ఏ రవి కిరణ్ కుమార్ తెలిపారు. నవంబర్ 9న బాపట్ల జిల్లా పిట్లవానిపాలెంలోని ప్రభుత్వ హైస్కూల్లో నిర్వహించే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో విద్యార్థినిలు పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థినులను పాఠశాల కమిటీ సభ్యులు, పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు అభినందించారు.

రైతుల సమస్యల పరిష్కారానికే గ్రామసభలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : సమగ్ర భూ సర్వేలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి గ్రామ సభలు నిర్వహిస్తున్నామని రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ ఏ.స్రవంతి తెలిపారు. మండలంలోని నాయుడుపాలెం పంచాయతీ పరిధిలో గల తమ్మలూరు గ్రామంలో శుక్రవారం రెవెన్యూ గ్రామ సభ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ సమగ్ర భూ సర్వేలో తలెత్తిన తప్పు ఒప్పులను సరిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసు కుంటుందన్నారు. అందుకోసం గ్రామ సభలు నిర్వహించి ప్రజల నుంచి వచ్చిన అర్జీలను తీసుకుంటున్నామన్నారు. రైతుల వద్ద నుంచి వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ సిహెచ్ కోటంరాజు, వీఆర్వో కే రాఘవరెడ్డి, గ్రామ సర్వేయర్లు కిషోర్, ఉమామహేశ్వర రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

12 మంది పేకాట రాయుళ్లు అరెస్ట్

విశాలాంధ్ర-ముండ్లమూరు : పేకాట శిబిరంపై శుక్రవారం మధ్యాహ్నం దాడి చేసి 12 మందిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి 8300 రూపాయలను స్వాధీనం చేసుకుని వారిని స్థానిక పోలీస్ స్టేషన్కు తరలించినట్లు ఎస్ఐ వై.నాగరాజు తెలిపారు. మండలంలోని పోలవరం గ్రామంలో పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు ఎస్ఐ వై.నాగరాజు తన సిబ్బందితో దాడి చేసి నిందితులను అదుపులోకి తీసుకున్నామన్నారు. వీరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. గ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ అంకారావు, సిబ్బంది పాల్గొన్నారు.

లారీ పైనుంచి జారిపడి క్లీనర్ మృతి

విశాలాంధ్ర-కంభం : కంభం పట్టణంలోని కందులాపురం సెంటర్ జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున లారీ పైనుంచి జారిపడి ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే ఉల్లిపాయల లోడుతో మైదుకూరు నుంచి విజయవాడకు వెళ్తున్న లారీ కంభం పట్టణంలోని కందులాపురం సెంటర్‌కు రాగానే వర్షం పడుతూ ఉండడంతో ఉల్లిపాయలు తడవకుండా ఉండేందుకు పట్టా వేయడానికి లారీ పైకి ఎక్కేనా క్లీనర్ షేక్ జమాల్ (47) జారి క్రింద పడడంతో అక్కడికి అక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని మృతి దేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్ట్ మార్ట్ నిమిత్తం కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

VASTU HOUSING FINANCE
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్
యూనిట్ 203 & 204, 2వ అంతస్తు, "ఎ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సెవ్రి (పశ్చిమ), ముంబై 400015. మహారాష్ట్ర.
సిఐఎస్ నం.: U65922MH2005PLC272501

స్వాధీనత ప్రకటన (స్థిర ఆస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్టు చట్టం -2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు-2002 నిబంధన 9తో చదివే సెక్షన్ 13(12) కింద అతనికి సంక్రమించిన అధికారాలను ఉపయోగించి **వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్** అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు, రుణగ్రహీత **శ్రీ/శ్రీమతి శ్రీనివాసరావు భూమా (రుణగ్రహీత), శ్రీ/శ్రీమతి మాధవి భూమా(సహ-రుణ గ్రహీత),** లకు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా డిమాండ్ నోటీసులో పేర్కొన్నట్లుగా అక్కౌంట్ నంబరు LP0000000021017 లో బకాయిన పడిన మొత్తం **20-సెప్టెంబరు-23** నాటికి **రూ.2904583/- (ఇరవై తొమ్మిది లక్షల నాలుగు వేల ఐదువందల ఎనభై మూడు రూపాయలు మాత్రమే)** లను దానిపై వడ్డీ, వ్యయాలు మొదలైనవాటితో చెల్లించవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ **21-సెప్టెంబరు-23** న డిమాండ్ నోటీసులు జారీ చేయ దమైనది. రుణగ్రహీతలు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పైన పేర్కొన్న చట్ట నిబంధనల్లో నిబంధనలతో చదివే సెక్షన్ 13(4) క్రింద నాకు సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు **06 నవంబరు, 2024** న భౌతికంగా స్వాధీన చేసుకున్నట్లు రుణగ్రహీత, హామీదారు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూ ఇవ్వడమైనది.
ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని, ఈ ఆస్తితో ఏవైనా లావాదేవీలు **రూ.2904583/- (ఇరవై తొమ్మిది లక్షల నాలుగు వేల ఐదువందల ఎనభై మూడు రూపాయలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ, వ్యయాలు మొదలైన వాటి కొరకు **వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఒంగోలు బ్రాంచ్)** చార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి రుణగ్రహీత. హామీదారు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

స్థిర ఆస్తి యొక్క వివరాలు

సర్వే నం.98/2, డి.నం. 1-109, రామాలయం సమీపంలో, తూర్పు గంగవరం గ్రామం, దర్శి మండలం, ప్రకాశం జిల్లా, రామాలయం దర్శి, ఆంధ్రప్రదేశ్-523264

తేదీ: 09.11.2024
ప్రదేశము: ఒంగోలు
అధీకృత అధికారి,
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెడితే చర్యలు

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టు పెడితే చర్యలు తప్పవని పెదగొండపాలెం సీఐ ప్రభాకర రావు తెలిపారు. శుక్రవారం యర్రగొండ పాలెం పోలీస్ స్టేషన్లో సోషల్ మీడియా పోస్ట్లపై సిఐ ప్రభాకర్ రావు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వాట్సాప్, ఫేస్ బుక్ తదితర సోషల్ మీడియాలో అసభ్యకరమైన వర్గాలను రెచ్చగొట్టే విధంగా పోస్టు సృష్టించి ఫార్వర్డ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాట్సాప్లో పోస్ట్ పెడితే గ్రూప్ అడ్మిన్ కూడా బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. కావున జిల్లా ఎస్పి ఏఆర్ దామోదర్ సూచనలు పాటిస్తూ నలుగురికి ఉపయోగపడే విధంగా పోస్ట్ లు ఉండేలా చూసుకోవాలని ప్రజలను కోరారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలోని పలు ఎరువుల దుకాణాలపై సహాయ వ్యవసాయ సంచాలకులు డి.బాలాజీ నాయక్, మండల వ్యవసాయ అధికారి వై.విజయ భాస్కర్ రెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా రిజిస్టర్లో అమ్మకాలకి డీబీటీలో అమ్మకాలకు వ్యత్యాసం ఉన్నందున మన గ్రోమోర్ సెంటర్, గిద్దలూరులో రూ.409150/- మరియు చక్రవర్తి ట్రేడర్స్లో 178500/-కి అమ్మకాలు నిలుపుదల చేశారు. అదేవిధంగా రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని, ఓ- ఫార్మ్, ప్రిన్సిపుల్ సర్టిఫికెట్స్ లైసెన్స్లో పొందుపరుచుకోవాలని డీలర్స్కి సూచించారు.

ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : రైతులు పొగాకు పంటకు ప్రత్యామ్నాయ పంటలైన కంది, మినుము, బొబ్బర్లు, పప్పు శనగ పంటలను సాగు చేయాలని, మండల వ్యవసాయ అధికారి కే ప్రసన్న రంగ లక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని వాగుమడుగు పంచాయతీలో గల రేగిడిపల్లి గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. గత రెండేళ్లుగా పొగాకు ధరలు అధికంగా ఉండడంతో రైతులు ఆ పంటపై మక్కువ చూపుతున్నారని, అయితే ఇతర దేశాలకు ఎగుమతులు ఆగిపోతే రైతులు ఆర్థికంగా నష్టపోతారన్నారు. తక్కువ పెట్టుబడి తో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలని సూచించారు .ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు సిహెచ్ రమేష్, ఏఈఓ విక్రమ్, ఎంపీఈఓ రామాంజనేయులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే 'ఉగ్ర'

విశాలాంధ్ర-పామూరు : స్థానిక వీర వెంకట సత్య నారాయణ స్వామి దేవస్థాన కళ్యాణ మండపంలో విశ్వ నాధుని వారి వివాహ మహోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ మహోత్సవ వేడుకలకు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, యారవ శ్రీనివాసులు, విశ్వనాధుని సత్యనారాయణ, మెంట నరసింహారావు, కొండిచెట్టి వెంకటరమణయ్య పాలపర్తి వెంకటేశ్వర్లు,నర్సింగ్ సాంబయ్య, షేక్ ఖాజరహంతుల్లా, బిల్డర్ పువ్వాడి వెంకటేశ్వర్లు వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ముళ్లకంప మధ్య విద్యార్థుల మూత్ర విసర్జన

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండలంలోని పిడికిటివానిపల్లి జెడ్పీ పాఠశాలలో విద్యార్థుల టాయిలెట్లు ముళ్లపొదల మధ్య ఉన్నాయి. విద్యార్థులు నిత్యం టాయిలెట్లు కోసం వెళ్లాలంటే భయం భయంగా వెళ్లి రావాల్సిన పరిస్థితి. అక్కడ ఏ విష పురుగులు ఉంటాయోనని భయం ఉంటుందని విద్యార్థులు పేర్కొంటున్నారు. హెచ్ఎం, ఉపాధ్యాయులు ఎటువంటి చర్యలు తీసు కోక పోవడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్త చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ముళ్లపొదలను తొలగిం చాలని విద్యార్థులు కోరుతున్నారు. ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ ను వివరణ అడగగా రెండు దఫాలుగా చెట్లు తొలగించడం జరిగిందని ఇటీవల కురి సిన వర్షాలకు చిలకమ్మ పెరిగిందని త్వరలో వాటిని తొలగిస్తామన్నారు.

పార్టీలకు అతీతంగా అభివృద్ధికి కృషి చేద్దాం

సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ 'ఉగ్ర'

విశాలాంధ్ర-పీసీపల్లి : పార్టీలకతీతంగా అభివృద్ధికి కృషి చేద్దామని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అత్యాల జఖన్య అధ్యక్షతన పీసీపల్లి మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు పాల్గొని మాట్లాడుతూ అధికారులు ప్రజాప్రతినిధులు అనుసంధానంగా పనిచేసినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఇందుకోసం అధికారులందరూ ప్రజా ప్రతినిధులతో కలిసి పనిచేయాలని ఆయన సూచించారు. సచివాలయ సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించడం లేదని తన దృష్టికి వచ్చిందన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. మండలంలో ఖాళీగా ఉన్న పోస్టుల్లో సచివాలయ సిబ్బంది ద్వారా పని చేయించాలని ఆయన స్థానిక ఎంపీడీవోకి సూచించారు సిబ్బంది కొరత ఉన్న సచివాలయాల్లో డిప్యూటేషన్ పై పంపించి పని చేయించాలని ఆయన తెలిపారు. సాగర్ నీరు పైపులైన్ ద్వారా పిసిపల్లి మండలానికి సక్రమంగా రావడం లేదని అనేకమంది ప్రశ్నించారు. శాసనసభ్యులు ఆర్డబ్ల్యుఎస్ అధికారులను ప్రశ్నించారు మండలంలో కిడ్నీ వ్యాధిగ్రస్తులు అధికంగా ఉన్నారని ఈ సమస్యకు పరిష్కారం సాగర్ నీరేనని అందువలన సాగర్ నీటిని సాధ్యమైనంత మేర మండలంలోని అన్ని గ్రామాలకు సరఫరా చేసేందుకు అధికారులు కృషి చేయాలని వారిని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని అన్నారు ఉద్యోగస్తులు ప్రభుత్వ విధానాలను ప్రజల వద్దకు తీసుకుపోయి పనిచేయాలని అర్హులకు అన్ని పథకాలను వర్తింపచేయాలని తెలిపారు మండలంలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన మండల ప్రజలకు ప్రతినిధులకు మండల స్థాయి అధికారులను కోరారు. ఈనెల 11వ తేదీ నుండి జరగబోయే అసెంబ్లీ సమావేశంలో మండల సమస్యలను తెలియపరుస్తానని తెలిపారు. ప్రభుత్వం ప్రజల మధ్య వారధులుగా ఉద్యోగాలు ఉండాలని తెలిపారు. మండలంలో శిథిలావస్థకు చేరిన పాఠశాలలు వివరాలను స్థానిక ఎంఈఓలు ఆర్ శ్రీనివాసులు తగిన సమాచారంతో కూడిన వివరాలను శాసన సభ్యులకు నివేదిక అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన పథకాల గురించి ఐకెపి ఏపిఎం జీ సత్యానందం వివరించారు. జడ్పిటిసి పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం ఎంపీటీసీలు చెరుకూరు సతీష్ కుమార్ భూమిరెడ్డి కొండారెడ్డి రమణమ్మ సర్పంచులు పల్లా మల్లికార్జునరావు కరణం తిరుపతిరావు కనపర్తి శాంసన్ అధికారులు ఎంపీడీవో కె ప్రభాకర్ శర్మ కనిగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఖాజావలి ప్రభుత్వ వైద్యులు డాక్టర్ యు మంజుల వ్యవసాయ శాఖ అధికారి కే ప్రకాశరావు విద్యుత్తు పంచాయతీరాజు ఆర్డబ్ల్యుఎస్ ఏఈలు లక్ష్మీ రాజేష్ తిరుపాలయ్య పవన్ ఆర్డబ్ల్యుఎస్ డీఈ విశ్వేశ్వర విశ్వనాథరెడ్డి పంచాయతీరాజ్ డిఈ శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

రాయితీ శనగ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

విశాలాంధ్ర-కనిగిరి : ప్రభుత్వం సబ్సిడీతో ఇచ్చే రాయితీ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి కోరారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో 25 శాతం సబ్సిడీపై విత్తనాలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పొగాకు పంటకు ప్రత్యామ్నాయంగా మినుము శనగ విత్తనాలను పంపిణీ చేస్తూ రెండు పంటలకు ప్రోత్సాహం కల్పిస్తోందన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి తగిన సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు. ఈ క్రమంలో కనిగిరి జెడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే పక్కన టీడీపీ నాయకులకు కుర్చీ వేశారని తనను చివర కూర్చోపెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాలకు పిలవకపోయినా ఫర్వాలేదు..కానీ పిలిచి అవమానించకండి అని జడ్పిటిసి అధికారులను కోరారు. ఈ విషయంపై ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు కుర్చీ గౌరవం కోసం కాకుండా రైతుల సమస్యలపై ప్రశ్నించాలని కోరారు.వర్షాధారిత ప్రాంత అభివృద్ధి పథకం కింద నాలుగు లక్షల ఖరీదు గల రెండు నూర్పిడి కోత మిషన్లను 50శాతం రాయితీతో రైతులు వీర్ల కిషోర్ బాబు అట్లా మాలకొండయ్యలకు ఎమ్మెల్యే ఉగ్ర అధికారులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ ఈ వెంకటరమణ కనిగిరి ఏఓ పీ జ్యోత్స్న దేవి రాధా ప్రకాష్ రావు సంపత్ కుమార్, రంగకృష్ణ, మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్ ఎంపీపీ దంతులూరి ప్రకాశం తెలుగుదేశం పార్టీ నాయకులు యారవ శ్రీనివాసులు తమ్మినేని శ్రీనివాస్ రెడ్డి ముచ్చుమూరి చెంచురెడ్డి, మాజీ ఎంపీపీ సంబుల వెంకటేశ్వర్లు ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు, సచివాలయ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

పీసీపల్లి మండలాన్ని 'వెలుగొండ' పరిధిలో చేర్చాలి

విశాలాంధ్ర-పీసీపల్లి : పీసీపల్లి మండలాన్ని వెలుగొండ ప్రాజెక్టు పరిధిలో చేర్చాలని పిసిపల్లి మండల సమగ్ర అభివృద్ధి వేదిక కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పీసీపల్లికి వచ్చిన సందర్భంగా వినతిపత్రం అందజేశారు. మండల జనరల్ బాడీ సమావేశంలో మండలాన్ని వెలు గొండ ప్రాజెక్టు పరిధిలో చేర్చాలని ఏకగ్రీవంగా తీర్మానం చేయాలని ఆయకట్టు పరిధిలో చేర్చి మండలంలోని చెరువులన్నింటికీ సాగర్ నీటితో నింపాలని మండలంలోని తాగునీటి అవసరాల కోసం సాగర్ నీటిని అన్ని గ్రామాలకు పైప్ లైన్ ద్వారా సరఫరా చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన టిడిపి మండల పార్టీ అధ్యక్షులు వేమూరి రామయ్య ఏనుగంటి నాగేంద్రబాబు కరణం గంగయ్య వెంగళయపల్లి సర్పంచ్ కరణం తిరుపతిరావు మాచర్ల మహేష్ ములక నాగేశ్వరరావు ఉన్నారు.

నియోజకవర్గంలో అవినీతి జరగనివ్వం

ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెం నియోజకవర్గంలో జరుగుతున్న అవినీతిని ఎండగట్టడమే లక్ష్యంగా పని చేయనున్నట్లు యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం యర్రగొండపాలెం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజల చేత ఎన్నుకోబడిన సర్పంచ్లు, ఎంపిటిసిలు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ వారితో సంబంధం లేకుండా కేంద్రం నుంచి వచ్చిన నిధులతో గ్రామాల్లో ఇష్టానుసారంగా పనులు చేస్తున్నారని ఆరోపించారు. అవసరం లేని చోట నాణ్యతలేని, నాసిరకం పనులు అధికంగా చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేసినా పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. అందుకే మీడియా ద్వారా నియోజకవర్గంలోని అవినీతిని ఎండగట్టే ప్రయత్నం చేస్తున్నానని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ ఐదు నెలల కాలంలో మట్టి, రేషన్ బియ్యం, ఇసుక, మద్యం యథేచ్ఛగా తరలుతుందన్నారు. రాజధాని దగ్గరో గుంటూరు. చిలకలూరిపేటలో బహిరంగంగానే పేకాట క్లబ్ లు నడుస్తున్నాయన్నారు. వీటిపై ఎమ్మెల్యేగా తాను ప్రశ్నించడం నేరమా అని ప్రశ్నించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడానంటూ తనపైనే కేసులు పెట్టిన పోలీసు వారు నేను పెట్టిన మెసేజ్కు కింద, పైన ట్యాగ్ చేసి వారి ఇష్టానుసారంగా దుర్భాషలాడుతూ హీనాతి హీనంగా పోస్టులు పోస్టులు పెట్టడం, భవ్యమా చెప్పారు. ఇదంతా పోలీస్ వాళ్లకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. అలాగే అధికార పార్టీ చేసే అవినీతిని ఎప్పటికప్పుడు అంట గడుతానన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చేదూట విజయభాస్కర్, సర్పంచ్ రామవత్ అరుణాబాయి, వైసీపీ మండల కనీనర్ కొప్పర్తి ఓబుల్ రెడ్డి, మైనారిటీ నాయకులు సయ్యద్ జబీఉల్లా, షేక్ వలి పాల్గొన్నారు.

సమస్యల వలయంలో 'బీసీ గురుకులం'

- గురుకులంలో విద్యార్థులు అవస్థలు

విశాలాంధ్ర - నిజాంపట్నం : నిరుపేద విద్యార్థుల పాలిట వరంగా ఉన్న గురుకులం ప్రస్తుతం సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతోంది. నిజాంపట్నం మహాత్మ జ్యోతిబాపూలే బీసీ (బాలుర) గురుకులంకు సమస్యలు చుట్టుముంటాయి.దీంతో గురుకులంలో సౌకర్యాలు, సదుపాయాలు కరువై విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.ప్రస్తుతం గురుకులంలో ఐదో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు దాదాపు 300 మంది విద్యార్థులు చదువుతున్నారు. విద్యార్థులకు కనీస సౌకర్యాలు, సదుపాయాలు లేక సమస్యలతో అవస్థలు పడుతున్నారు.విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు లేవు, విద్యార్థులు వాడుకోవడానికి నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్నారు.ఉన్న నీటి చేతి పంపుల్లో కొన్ని మరమ్మతులకు గురి కావడంతో మిగితా ఉన్న వాటి తోనే విద్యార్థులు సరిపెట్టుకుంటూ నీటిని వాడుకుంటున్నారు. వంట గది అలాగే గురుకులంలోని భవనం అక్కడక్కడ స్లాబు పెచ్చులూడి పడుతున్న కారణంగా ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థులు బిక్కుబిక్కుమంటున్నారు. ప్రిన్సిపాల్ పర్యవేక్షణలోపం కారణంగా ఇటీవల కొంత మంది విద్యార్థులు బయట నుంచి మద్యాన్ని గురుకులంలోకి తీసుకువెళ్లి సేవిస్తూ పట్టుబడిన ఆ విద్యార్థులపై ప్రిన్సిపాల్ చర్యలు తీసుకోలేదని, విద్యార్థుల పట్ల ప్రిన్సిపాల్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విద్యార్థుల తల్లితండ్రులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు స్పందించి గురుకులంలో విద్యార్థుల సమస్యలు పరిష్కరించి సౌకర్యాలు కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

సభ్యత్వ నమోదుతో కార్యకర్తలకు భరోసా

- జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య

విశాలాంధ్ర - నిజాంపట్నం : టీడీపీ సభ్యత్వ నమోదుతో కార్యకర్తలకు భరోసా లభిస్తుందని జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య అన్నారు.మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు నిజాంపట్నంలోని నర్రా సుబ్బయ్య నివాసంలో శుక్రవారం టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించి టీడీపీ కార్యకర్తలకు సభ్యత్వం నమోదు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాశ్వత సభ్యత్వ నమోదుకు రూ.లక్ష, సాధారణ సభ్యత్వానికి రూ.100 రుసుం చెల్లించాలన్నారు.గతంలో ప్రమాద బీమా రూ.2 లక్షలు ఉండగా ప్రస్తుతం రూ.5 లక్షలకు పెంచారని చెప్పారు.ప్రమాదవశాత్తు ఎవరైనా మరణిస్తే మట్టి ఖర్చు కింద తక్షణ సహాయం రూ.10 వేలు అందిస్తారన్నారు.ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్త ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సభ్యత్వం నమోదు చేసుకోవాలని సుబ్బయ్య పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు గంగ రాజు, పోలీరాజు, కాంతారావు, వంశీ, మణి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

విశాలాంధ్ర - అద్దంకి : స్నేహితులతో కలిసి సరదాగా ఈతకు వెళ్లి గుండ్లకమ్మ నదిలో గల్లంతైన తేలుకుట్ల నారాయణ (27) మృతదేహం శుక్రవారం లభ్యమయింది. వివరాల మేరకు ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలం బట్లపల్లి కి చెందిన తేలుకుట్ల నారాయణ, వేంపాడు కు చెందిన కావూరి ఫిలిప్, కొరిసపాడు మండలం బొడ్డువాని పాలెం కు చెందిన నేరెళ్ల వెంకటేష్, చిక్కాల భరత్ నాయుడు గురువారం సాయంత్రం గుండ్లకమ్మ నదిలో తిమ్మాయిపాలెం సమీపంలో ఊట బావుల వద్ద సరదాగా ఈతకు వెళ్లారు. తేలుకుట్ల నారాయణ ఈత కొడుతూ గుండ్లకమ్మ నదిలో మునిగిపోయాడు. ఫిలిప్ కూడా మునిగిపోతుండగా మిగిలిన స్నేహితులు కలిసి అతనిని బయటకు లాగారు. విషయం తెలుసుకున్న అద్దంకి సీఐ కృష్ణయ్య, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టారు. గురువారం రాత్రి చీకటిగా ఉండడంతో గాలింపు నిలిపివేసి మరలా శుక్రవారం గాలింపు చేపట్టి అద్దంకి ప్రజల మంచి నీటి కోసం తవ్విన నీటి గుంతలో ఉన్న నారాయణ మృతదేహాన్ని వెలికి తీశారు. మృతుడు నారాయణకు ఏడాది బాబు ఉండగా భార్య నిండు గర్భిణీ పురిటి నొప్పులతో కాన్పు కోసం ప్రైవేట్ హాస్పటల్లో భార్యను చేర్పించి మృతుడు ఈతకు వెళ్లినట్లు సమాచారం. భర్త అకాల మృతితో భార్య కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరై విలపిస్తున్నారు.

రైల్వే ప్రయాణికుల సమస్యలు పరిష్కరించండి: సీవీ మోహన్‌రావు

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె రైల్వే స్టేషన్ నుంచి ప్రతి రోజు వేల మంది ప్రయాణం చేస్తున్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం, అమృత భారత్ స్టేషన్ స్కీమ్ క్రింద, రేపల్లె రైల్వే స్టేషన్ పునరాభివృద్ధికి రూ. 25.5 కోట్ల బడ్జెట్‌తో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఆగస్టు 6వ తేదీన శంకుస్థాపన చేశారు. నేటికీ 14 నెలల కాలము గడిచినప్పటికీ అభివృద్ధి పనులు నత్త నడకన జరుగుచున్నాయి. రేపల్లె రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు ఎన్నాళ్లు సమయం పడుతుందో అని రేపల్లె పట్టణాభివృద్ధి సంఘ కార్యదర్శి సీవీ మోహనరావు తెలిపారు. రేపల్లె స్టేషన్లో ఏర్పాటు చేసిన 2వ ప్లాట్ ఫారం మూడవ రైల్వేలైను ఆధునీకరణ పనుల వలన మిగిలిన పనులు నిరుపయోగముగా ఉన్నాయన్నారు. స్థానిక ఎంపీ కృష్ణ ప్రసాద్, రేపల్లె రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులపై దృష్టి సారించి అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేసేందు కు తగినచర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుచున్నారు.

నాటు సారా తయారీ స్థావరంపై దాడి

1500 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

విశాలాంధ్ర - నిజాంపట్నం : నాటు సారా తయారీ స్థావరంపై దాడులు నిర్వహించామని నగరం ఎక్సైజ్ సీఐ శ్రీరామ్ ప్రసాద్ తెలిపారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ తమకు అందిన సమాచారం మేరకు నిజాంపట్నం మండలంలోని అధవల గ్రామ పరిసర ప్రాంతాల్లో తమ సిబ్బందితో దాడి నిర్వహించగా నాటుసారా తయారీకి ఉంచిన 1500 లీటర్ల బెల్లపు ఊటతో పాటు రెండు నాటుసారా బట్టీలను ధ్వంసం చేశామన్నారు. నాటు సారా తాగడం ఆరోగ్యానికి హానికరమని, అందుచేత ప్రభుత్వం నిషేధించింది. కావున నాటు సారా తయారు చేసే, అమ్మే వ్యక్తుల పై నిరంతర నిఘా ఉంటుందని అలాగే వారిపై కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. ఎవరికైనా సమాచారం తెలిస్తే సమాచారం ఇవ్వాలని,వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు. నిజాంపట్నం మండలంలో నల్లబెల్లంను నాటు సారా తయారీదారుడికి అమ్మేవారిపై కూడా ప్రత్యేక దృష్టి కేంద్రికరించామన్నారు.ఈ దాడిలో హెడ్ కానిస్టేబుల్ రాం ప్రసాద్, కానిస్టేబుల్స్ కె.వెంకట రమణ, పి.శ్రీనివాసరెడ్డి, కె.శ్రీనివాసరెడ్డి, స్టేషన్ డ్రైవర్ పి.భాస్కర్ పాల్గొన్నారు.

41 రోజుల చద్ది ప్రారంభం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : అయ్యప్ప మాలదారులకు 41 రోజుల చద్ది కార్యక్రమాన్ని సతీష్,అపర్ణ మెరైన్ కంపెనీ అధినేత అన్నం సతీష్ ప్రభాకర్ ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ గంగా పార్వతి సమేత సోమేశ్వర స్వామి దేవస్థానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా బాపట్ల శివాలయంలో అయ్యప్ప స్వామి పడి పూజ ప్రారంభించారు. పర్యావరణాన్ని కాపాడుదాం అనే సంకల్పంతో సద్ది కార్యక్రమం సూచిక బ్యానర్‌ను గుడ్డ పై చిత్రీకరించి వీక్షణకు ఏర్పాటు చేశారు. ప్లాస్టిక్ బ్యానర్లు వద్దు కాటన్ బ్యానర్లు ముద్దు అనే నినాదంతో ప్రకటనకు పరిమితం కాకుండా ఆచరణకు అన్నం సతీష్ ప్రభాకర్ పలికారు. వరుసగా 19వ సంవత్సరం మాల ధరించిన స్వాములకు ప్రత్యేక పూజా కార్యక్రమం అనంతరం చద్ది కార్యక్రమం ప్రారంభించారు.

ఘనంగా విజయ్‌కుమార్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - అద్దంకి : ఉమ్మడి ప్రకాశం జిల్లా మాజీ కలెక్టర్, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జి ఎస్ ఆర్ కే ఆర్ విజయ్ కుమార్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఏపీ ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీస్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో పట్టణంలోని చైతన్య బధిరుల ఆశ్రమ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. జన్మదిన కేకు కట్ చేసి విద్యార్థులకు పండ్లు బిస్కెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి రమేష్ బాబు, సభ్యులు కొమ్మాలపాటి బుజ్జి, ఇస్రర్ల వెంకట్రావు, మంచు హనుమంతరావు, సయ్యద్ హుస్సేన్, పాఠశాల చైర్మన్ పూనూరు ఆరోగ్యం తదితరులు పాల్గొన్నారు.

లేబర్ ఇన్సూరెన్స్‌ను సద్వినియోగం చేసుకోండి

రేపల్లె కార్మిక శాఖ అధికారి ప్రభాకర్

విశాలాంధ్ర - రేపల్లె : ఏడాదికి రూ.22 చెల్లించి లేబర్ ఇన్సూరెన్స్ సద్వినియోగం చేసుకోవాలని రేపల్లె కార్మిక శాఖ అధికారి ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత ఐదు సంవత్సరాలకు ఒకేసారి కేవలం 110 రూపాయలు మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఇన్సూరెన్స్‌కి 18 నుండి 55 సంవత్సరాలు ఉన్న స్త్రీ,పురుషులు అర్హులన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు తప్ప ఎలాంటి కూలీలైన, ఇతరులైన ఇందులో చేరవచ్చని ఆయన తెలిపారు. రేషన్ కార్డు,ఆధార్ కార్డు,జిరాక్స్, బ్యాంకు చలానా జత చేసి లేబర్ ఆఫీస్‌లో ఇవ్వాలని ప్రభాకర్ తెలిపారు. పాలసీదారు సహజ మరణం పొందితే రూ. 1,30,000 ఇన్సూరెన్స్ వర్తిస్తుందన్నారు. అలాగే ప్రమాదవశాత్తూ మృతి చెందితే రూ. 6,00000, లక్షలతో పాటు ఒక ఇంట్లో ఇద్దరు ఆడపిల్లలు ఉంటే ఒకొక్కరికి వివాహ నజరానా కింద రూ. 30,000, పొందవచ్చన్నారు.

అదేవిధంగా ప్రసవ కానుకగా రెండు ప్రసవాలకు రూ. 30,000.చొప్పున వచ్చే అవకాశం ఉందని చెప్పారు. మరిన్ని వివరాలకు ఆయా మండలంలోని కార్మిక అధికారిని(లేబర్ ఆఫీసర్), ఎంపీడీవో,ఎమ్మార్వో కార్యాలయాల్లో సంప్రదించాలన్నారు.

ఆవులను శ్రీశైలం తరలింపునకు ఏర్పాట్లు

విశాలాంధ్ర - రేపల్లె : పట్టణంలో రోడ్లపై తిరిగే ఆవులను శ్రీశైలం గోశాలకు తరలించడానికి ముందు శ్రీశైలం దేవస్థానం ఈవో, ఆలయ ధర్మకర్తలు అంగీకరించారని రేపల్లె మున్సిపల్ శానిటరీ ఇనిస్పెక్టర్ రామచంద్రరావు తెలిపారు. శ్రీశైలంలోని గోశాలల షెడ్లను, అక్కడ ఉన్న గోవులను ఇనిస్పెక్టర్ వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సువిశాలంగా ఉన్నాయని, ఈ షెడ్లలో వివిధ పట్టణాల్లో రోడ్లపై తిరుగుతున్న ఆవులను షెడ్లలో ఉంచి దేవస్థానంలో పనిచేసే వారు ఆవుల సంరక్షణను చూస్తూ, ఆవులకు కావలసిన గడ్డి, నీరు అందజేస్తూ ఎదకు వచ్చిన ఆవులను గుర్తించి ఎదకు కలిపి సూడి ఆవులను, పాడి ఆవులను వేరుచేసి వాటిని సంరక్షిస్తూ ఆవు పాలతో శివునికి అభిషేకాలు చేస్తూ ఉన్నారని రామచంద్ర తెలిపారు. ఆయా యజమానులు ఇప్పటికైనా తమ తమ ఆవులను ఇళ్ల వద్దే కట్టేసుకుని ఆవులను కాపాడుకోవాలని ఆవుల యజమానులకు విజ్ఞప్తి చేశారు.

బధిరుడిపై దాడి ఘటనలో అట్రాసిటీ కేసు నమోదు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఇంటి ముందు మలమూత్ర విసర్జన చేశాడని ఓ మూగ చెవిటి బధిరుడిపై కర్రలతో దాడి చేసి గాయపరిచిన సంఘ టన బాపట్ల మండలం కంకటపాలెంలో గురువారం రాత్రి జరిగిందని బాపట్ల రూరల్ సీఐ కె. గంగాధరరావు తెలిపారు. శుక్రవారం బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. మండలంలో కంకటపాలెం కు చెందిన చెవిటి మూగవాడైన సన్నీ గురువారం సాయంత్రం మంచినీటి కోసం డబ్బా తీసుకుని సైకిల్‌పై వాటర్ ట్యాంకు వద్దకు వెళ్లాడు. కొద్దిసేపటికి అక్కడికి చేరుకున్న అదే గ్రామానికి చెందిన యార్లగడ్డ నాగయ్య, నాగయ్య భార్య యార్లగడ్డ హిమబిందు, నాగయ్య కుమారుడు అరవింద్‌లు కలిసి మా ఇంటి ముందు మలమూత్ర విసర్జన చేస్తావా అని సన్నీపై కర్రలతో దాడి చేశారు. గ్రామానికి చెందిన దాసరి కిరణ్ కుమార్ సన్నీపై దాడి చేసిన విషయాన్ని సన్నీ అమ్మమ్మ వేముల పరిసమ్మకు చెప్పాడు. దీంతో పరిసమ్మ ఆమె మనవడు కరుణాకర్ వెళ్లి సన్నీపై ఎందుకు దాడి చేశారని అడిగిన వారిని కులం పేరు ఎత్తి దూషిస్తూ అసభ్యకరంగా బూతులు తిట్టి తమను తమ తో వచ్చిన తమ మనవడు కరుణాకర్‌ను చేతులతో కర్రలతో కొట్టినట్లు పరిస మ్మ తమ మనవడితో కలిసి ఫిర్యాదు చేసినట్లు సీఐ తెలిపారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ గంగాధరరావు తెలిపారు.

మంజుల దేవికి డాక్టరేట్

విశాలాంధ్ర - చీరాల : మంజులదేవి కష్టానికి దక్కిన ఫలితమే నేడు ఆమెకు దక్కిన డాక్టరేట్ అని,ఎంత ఎదిగిన ఒదిగి ఉండే తత్వం సన్మాన గ్రహీత గారపాటి మంజుల దేవి వ్యక్తిత్వమని పలువురు వక్తలు పేర్కొన్నారు.సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాలలో అర్థశాస్త్ర అధ్యాపకురాలిగా విధులు నిర్వహిస్తున్న గారపాటి మంజుల దేవి ఇటీవల ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ద్వారా డాక్టరేట్ పొందిన సందర్భంగా శు క్రవారం సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాల ఆవరణంలో శు క్రవారం అభినందన సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల రిటైర్డ్ లైబ్రేరియన్ పులగూర జయశీలరావు అధ్యక్షత వహించగా కళాశాల కరస్పాండెంట్ శీలం విద్యాసాగర్ రావు ,ప్రేమా నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ ఐ బాబురావు సుభాషిని, రిటైర్డ్ పిడి విద్యాసాగర్, కరస్పాండెంట్ నూకతోటి సదానందరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ అర్థశాస్త్రం అనేది కఠిన తరమైన సబ్జెక్ట్ అయినప్పటికీ అటు విద్యార్థులను తీర్చిదిద్దటంలోనూ ఇటు డాక్టరేట్ పొందటంలోనూ మంజుల దేవి చూపిన ప్రతిభ అసమానమైనదన్నారు. తన చిన్ననాటి సమయంలో తండ్రి డాక్టర్‌ను చేస్తాను అన్న మాటను నిజం చేస్తూ వైద్య వృత్తిలో కాకపోయినా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొంది తన తండ్రి నోట నుండి వచ్చిన డాక్టర్ అనే పదాన్ని సాధించిన ఘనత మంజుల దేవికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాల యాజమాన్యం,అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దేవస్థానానికి కంప్యూటర్, ప్రింటర్ బహుకరణ

విశాలాంధ్ర - అద్దంకి : సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానానికి యూనియన్ బ్యాంక్ ఒంగోలు రీజనల్ హెడ్ బాలాజీ యూనియన్ బ్యాంక్ అద్దంకి తరపున కంప్యూటర్, ప్రింటర్‌ను శుక్రవారం దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ తిమ్మా నాయుడుకు బహుకరించారు.

కోన ప్రభాకర్‌రావు విగ్రహ పు:ననిర్మాణంలో ఉద్రిక్తత

- టీడీపీ వైసీపీ నేతలు బాహాబాహి
- వైసీపీ దివ్యాంగుల జిల్లా అధ్యక్షుడు చల్లా రామయ్యకు గాయాలు
- దిమ్మెను తొలగించిన పోలీసులు
- టీడీపీ నాయకుల తీరుపై వైసీపీ నేతలు ఆగ్రహం

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల పట్టణంలోని మాజీ గవర్నర్ బాపట్ల వైసీపీ ఇంచార్జీ మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి తండ్రి కోన ప్రభాకర్‌రావు విగ్రహ పు:ననిర్మాణంలో గురువారం అర్ధరాత్రి ఉద్రిక్తత నెలకొంది. వైసీపీ ప్రభుత్వంలో రోడ్డు విస్తరణలో తొలగించిన ప్రదేశాల్లో తిరిగి విగ్రహాలు ఏర్పాటు చేస్తామని నాడు ఎమ్మెల్యేగా ఉన్న కోన రఘుపతి హామీ ఇచ్చారు. ఈ నేప ధ్యంలో రోడ్డు విస్తరణ పనులు ముగిసే నాటికి ఎన్నికల కోడ్ అమల్లోకి రాగా విగ్రహాల ఏర్పాటు సాధ్యం కాలేదు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పట్టణంలో తొలగించిన అన్నీ విగ్రహాలు ఏర్పాటుపై వైసీపీ నాయకులు పలు దఫాలుగా కమీషనర్‌కు వినతిపత్రాలు అందజేశారు. అయితే అధికారులు గత ఉన్న విగ్రహాలు ఏర్పాటు చేసుకోవచ్చని మా నుంచి ఎటువంటి అనుమతులు ఉండవని చెప్పటంతోనే వైసీపీ నేతలు కోన ప్రభాకర్‌రావు విగ్రహం తొలగించిన ప్రాంతంలోనే పు:ననిర్మాణానికి దిమ్మెను నిర్మిస్తుండగా టీడీపీ నేతలు ఒక్కసారిగా వచ్చి పనులను అడ్డుకున్నారు. దీంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. ఈ ఘటనలో వైసీపీ బాపట్ల జిల్లా దివ్యాంగుల విభాగం అధ్యక్షుడు చల్లా రామయ్య కింద పడిపోవటంతో గాయాలైయ్యాయి. ప్రస్తుతం రామయ్య బాపట్ల ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు.

పట్టణంలో తొలగించిన ప్రదేశంలో విగ్రహం పు:ననిర్మాణం చేసుకుంటుంటే టీడీపీ నేతలు వచ్చి దౌర్జన్యంగా ప్రవర్తించారని వైసీపీ నేతలు ఆరోపించారు. నిబంధనలకు వ్యతిరేకంగా ఉంటే మున్సిపల్ అధికారులు అడ్డుకుంటారు కానీ టీడీపీ నాయకులకు ఏమి పని అని అధికార యంత్రాంగం కూడా వారే చూస్తున్నారా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత పట్టణంలో క్షత్రియ సామాజిక వర్గానికి చెందిన మంతెన వెంకటరాజు విగ్రహం స్థానిక ఎమ్మెల్యే ఏ అనుమతులతో ఏర్పాటు చేశారని ఆయన సామాజిక వర్గం అయితే అనుమతులు ఉండవా అని ప్రశ్నిస్తున్నారు. టీడీపీ నేతలు నిరంకుశత్వం వ్యవహరిస్తున్నారని పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరుతున్నారు.

ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న చల్లా రామయ్యను మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి, పట్టణ అధ్యక్షుడు కాగిత ఎఱ్ఱయ్య, ఎస్సీ సెల్ నాయకుడు జోగి తదితరులు పరామర్శించారు. దివ్యాంగుడుపై దాడి చేయటం సిగ్గుచేటని టీడీపీ నాయకులు అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారని తప్పక మూల్యం చెల్లించుకుంటారని తెలిపారు.

కోన ప్రభాకర్ విగ్రహం ఏర్పాటులో టీడీపీ వైసీపీ నాయకులు మధ్య జరిగిన తోపులాటలో రెండు పార్టీల నుంచి కేవలం ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు మాత్రమే ఉండటం విశేషం. అగ్రకులాలు రాజకీయ ఆదిపత్యం కోసం దళిత వర్గాల జీవితాలు ఛిద్రం అవుతున్నాయని పలువురు దళిత నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దళితులను అగ్రకులాలకు వారి రాజకీయ ఎదుగుదలకు మాత్రమే వాడుకుంటూ పబ్బం గడుపుతున్నారని దళిత జాతి మేల్కోవాలని పలువురు దళిత ఉద్యమ నేతలు అభిప్రాయం పడుతున్నారు.

ఆదివాసీలకు ఆధార్ కార్డు శిబిరాలు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా వివిధ గిరిజన సంఘాల విజ్ఞప్తి మేరకు ఆదివాసీలకు ముఖ్యంగా యానాది కులస్తులకు ఆధార్ కార్డులను నూరుశాతం జారీచేయాలని కలెక్టర్ జె. వెంకట మురళి ఆదేశించారని ఎంపీడీవో బి. బాబురావు తెలిపారు. తహశీల్దార్ షేక్ సలీమా,ఐ.పిఆర్ ఆర్డీ పులి శరత్ బాబు ప్రత్యేక చొరవ తీసుకుని మండ లంలోని యానాది కులస్తులకు ఆధార్ కార్డు సమస్యలు లేకుండా ప్రత్యేక శిబిరాలు నిర్వ హించారన్నారు.ఈస్ట్ బాపట్ల ఆధార్ నమోదు కేంద్రంలో గురువారం , శుక్రవారం నాడు కెబిపాలెం, పిన్నిబోయినవారిపాలెం, మూలపాలెం గ్రామాలకి చెందిన ఆదివాసీలకు ఆధార్ సేవలను అందించారు. ఈస్ట్ బాపట్ల పంచాయతీ కార్యదర్శి పల్నాటి శ్రీరాములు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు షణ్ముఖ రావు, డాక్టర్ సాంబశివరావు, రమేష్, డిజిటల్ అసిస్టెంట్లు నాగేశ్వరరావు, నాగాంజనేయులు, ముజఫర్ తదితరులు పాల్గొన్నారు.

వెంకన్న సన్నిధిలో దామచర్ల

విశాలాంధ్ర-ఒంగోలు: తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామిని ఒంగోలు ఎమ్మెల్యే ,టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధనరావు తను కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలు సుభిక్షంగా ఉండాలని దేవుడిని కోరినట్లు తెలిపారు.

ఎమ్మెల్యే వేగేశనపై అపవాదం మోపొద్దు

- జనసేన సమన్వయకర్త నామన శ్రీమన్నారాయణ

విశాలాంధ్ర - బాపట్ల : సూర్యలంక సముద్ర తీరాన ముఖ ద్వారం వద్ద కుడి చేతి పక్కన కూటమి బంధం బలపరుస్తూ ఏర్పాటు చేసిన జనసేన పార్టీ ఫ్లెక్సీ తొల గించడంలో బాపట్ల నియోజ కవర్గం కూటమి ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మరాజుపై వస్తున్న అపవాదాలను మోపు వద్దని జనసేన సమన్వయకర్త నామన శ్రీవన్నారాయణ తెలిపా రు. జనసేన పార్టీ కార్యాల యంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. గత రెండు రోజులుగా సామా జిక మాధ్యమాలలో వస్తున్న వాటిని ఖండించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి కార్యకర్తలు కూడా సమన్వయం పాటించాలని సూ చించారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 15 వ తేదీ కార్తీక పౌర్ణమి సంద ర్భంగా ప్రతి ఏటా నిర్వహిస్తున్న జనసేన పార్టీ డొక్కా సీతమ్మ అన్నసంతర్పణ కార్యక్రమానికి పెద్ద ఎత్తున నియోజకవర్గం నుంచి కార్యకర్తలు అభిమా నులు నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో మంత్రి స్వామి

విశాలాంధ్ర-సింగరాయకొండ : సింగరాయకొండ మండల పరిధిలోని పాత సింగరాయకొండ గ్రామంలో బొద్దు గోపి, వెంకటరమణల వివాహ మహోత్సవానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి శుక్రవారం హాజరై వధు వరులను ఆశీర్వదించడం జరిగింది. అనంతరం సింగరాయకొండ మండల ముఖ్య నాయకులను కలిసి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. తదుపరి సింగరాయకొండ మెయిన్ రోడ్డుపై జరుగుతున్న మరమ్మత్తు నాణ్యతలను పరిశీలించినారు. ఈ కార్యక్రమానికి మండల నాయకులు కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

విద్యార్థులు మంచి-చెడు స్పర్శపై అవగాహన

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ నందు ఎస్సై కే. మాధవరావు ఆధ్వర్యంలో మరియు ఆ పాఠశాల హెచ్ఎం అధ్యక్షతన విద్యార్థులకు గుడ్ టచ్,బ్యాడ్ టచ్,బాల్యవివాహాల చట్టం బాల్య వివాహం వలన కలిగే నష్టాలతో పాటు బాలలకు సంబంధించిన చట్టాలు ఎటువంటి సమస్యలు బాలలు ఇబ్బంది పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో సోషల్ మీడియా పిల్లలు పెద్దలపై చాలా ప్రభావితం చేస్తుందని సెల్ ఫోన్స్ మంచి కోసమే ఉపయోగించాలని వాటిని బానిసలు కాకూడదని విద్యార్థులు జ్ఞానాన్ని పెంపొందించుటకు మాత్రమే సెల్ ఫోన్స్ వాడాలని వాటి పట్ల జాగ్రత్త వహించాలని పిల్లల క్రమశిక్షణతో ఉన్నప్పుడే మంచి భవిష్యత్తును అందుకుంటారని తెలియజేశారు. అలానే పిల్లలందరూ ఇప్పటి నుంచే ఒక గోల్ ఏర్పరుచుకోవాలని ఆ దిశగా కృషితో ముందుకు వెళ్లాలని ఉజ్వల భవిష్యత్తు అందుకోవడానికి చేసే ప్రయత్నంలో ముఖ్యంగా మంచి స్పర్శ చెడు స్పర్శపై అవగాహన కలిగి ఉండాలని ఏదైనా ఇబ్బందికరమైన పరిస్థితుల్లో ఎదురైనప్పుడు తమకు నమ్మకస్తులైన వారితో వెంటనే తెలియజేయడం ద్వారా రక్షణ పొందుతారని అదే విధంగా ఆడపిల్లలకు బాల్య వివాహం ఒక అడ్డంకిగా మారుతోందని ఇలాంటి పరిస్థితిని పిల్లలే స్వతహాగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ఒప్పించి బాల్యవివాహాలను వ్యతిరేకించాలని లేనిపక్షంలో 1098,100 హెల్ప్ లైన్ నెంబర్లకి కాల్ చేసి రక్షణ పొందాలని ప్రతి ఒక్కరూ ప్రస్తుత సమాజంలో ప్రతి విషయంలోనూ జాగ్రత్తగా ముసులుకోవాలని ప్రతి విషయాన్ని తెలుసుకొని మనం తీసుకునే నిర్ణయం వ్యక్తిగతంగానూ,కుటుంబం పరంగానూ,చట్ట పరంగాను, ఏమైనా సమస్యలు వస్తాయా అని ఆలోచించి తొందరపాటు నిర్ణయాలు లేకుండా ఉజ్వల భవిష్యత్తుకు ఎదగటానికి కావలసినటువంటి నిర్ణయాలు తీసుకుంటూ వాటిని అమలు పరుస్తూ తమ జీవితాలను ఉన్నత స్థితికి సత్ప్ర పరావర్తనతో మంచి ఆశయాలతో ఆలోచనతో ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని ఎస్సై కే మాధవరావు కోరారు.

అనంతరం పాఠశాలల్లోని సీసీ కెమెరాల పని పరిస్థితిని ధ్రువీకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలను తనిఖీ

విశాలాంధ్ర-పెద్దారవీడు : పెద్దారవీడు మండల వ్యవసాయ అధికారిని కె బుజ్జిబాయి మండలంలోని కుంట గ్రామంలో ఓ ఎరువుల దుకాణం యందు సందర్శించి దుకాణం యందు పలు రిజిస్టర్ లను మరియు ఫామ్‌లను చూసి అన్ని సరిగా ఉన్నాయా లేదా అని పరిశీలించి అనంతరం షాప్ నందు ఉన్న బలం మందుల యొక్క శాంపిల్స్ సేకరించడం జరిగినది. అనంతరం ఎరువుల దుకాణ డీలర్లతో మాట్లాడుతూ ఎవరైనా బలం మందులను అధిక ధరలకు అమ్మిన లేదా రైతుల వద్ద అధికంగా డబ్బులు వసూలు చేసిన చర్యలు తీసుకుంటానని అదేవిధంగా పురుగుమందులు అమ్మేటప్పుడు రైతులకు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని కోరారు. అదేవిధంగా రైతులకి మీరు ఎరువుల దుకాణం నందు పురుగుమందులు దుకాణం యందు ఎటువంటి వస్తువులు కొన్నా కూడా తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎరువుల దుకాణ డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

వైసీపీ నాయకులను ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర-పెద్దారవీడు : మండలంలోని గొబ్బూరు గ్రామానికి చెందిన వైస్ ఎంపీపీ గుండారెడ్డి వెంకటేశ్వర్లురెడ్డి ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. వైసీపీ నాయకుడు బత్తుల కాశయ్య ఇటీవల కాలంలో శాస్త్ర చికిత్స చేయించుకున్నారు. వారిద్దరిని గొబ్బూరులో యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖరరావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు తోకల ఆవులయ్య యాదవ్, సర్పంచులు అంగిరేకుల ఆదినారాయణ యాదవ్, గుద్దేపోగు రమేష్,వెన్నా శివ కృష్ణారెడ్డి,వైసీపీ నాయకులు ఏరువా సేనారెడ్డి, షేక్ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

రౌడీ షీటర్ నవీన్ రిమాండ్‌కు తరలింపు

విశాలాంధ్ర-సింగరాయకొండ : గడిచిన రెండు రోజుల క్రితం సింగరాయకొండ మండల పరిధిలోని శానంపూడి గ్రామంలో హల్చల్ చేసి వ్యక్తి ని తీవ్రంగా గాయపరిచిన రౌడీ షీటర్ బండి నవీన్‌ను సింగరాయకొండ యాస్సై మహేంద్ర శుక్రవారం నాడు అరెస్టు చేసి రిమాండ్కు తరలించటం జరిగింది. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ ఎవరైనా అసాంఘిక చట్ట వ్యతిరే కార్యక్రమాలు, లా అండ్ ఆర్డర్ సమస్యలు సృష్టిస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

ఆటో యజమానులపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని కంకణంపాడు, అగ్రహారం గ్రామాలలో ఆటో యజమానులు విద్యార్థుల వద్ద నుండి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారు. బస్సు సౌకర్యం తక్కువగా ఉండటంతో సమయపాలనకు బస్సులు రాకపోవడంతో ఆటో యజమానులు ఇష్టాను రీతిగా విద్యార్థుల దగ్గర నుంచి 20 నుంచి 30 రూపాయలు వసూలు చేస్తున్నారు. వీరిపై శాఖా పరమైన చర్యలు తీసుకుని విద్యార్థులకు 10 రూపాయలకే వెలిగండ్ల చేరే విధంగా చొరవ చూపాలని సచివాలయ సిబ్బందికి పిల్లల తల్లిదండ్రులు అర్జీరూపణ అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు తల్లిదండ్రులు వెంగమ్మ, ప్రసన్న తులసి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పూరి గుడిసె దగ్ధం

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండలం కొమరోలు గ్రామంలో పికికిటి పెద్ద వీరయ్య అనే నిరుపేద కుటుంబం నివాసం ఉంటున్న పూరి గుడిసె శుక్రవారం షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదానికి ఆహుతి అయింది. ఇంట్లో ఉన్న వంట సామాను, నిత్యావసర సరుకులు, బట్టలతో పాటు గేదెలు కొనడానికి ఇంట్లో ఉంచిన రెండు లక్షల రూపాయల నగదు అగ్నికి కాలిపోయాయి. దీంతో బాధిత కుటుంబం లబోదిబోమంటున్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

14న ప్రజా పోరు ధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-వెలిగండ్ల : ప్రజా సమస్యలపై ఈ నెల 8 నుంచి 14 వరకు ప్రజా సమస్యల పరిష్కారానికైజరిగే ప్రజా పోరు ధర్నాను జయప్రదం చేయాలని సీపీఎం నాయకులు రావెళ్ల మాలకొండయ్య కోరారు. శుక్రవారం మండలంలోని వెలిగండ్ల కేంద్రంలో ప్రజా పోరు కరపత్రాలను ఆవిష్కరించి ప్రజలకు అందజే . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల రోజులలో కూరగాయలు నిత్యవసర వస్తువులు, వంటనూనెల ధరలు విపరీతంగా పెరిగాయని పండగలు చేసుకుందామన్న కొనలేకచాలా ఇబ్బందులు పడ్డారని, దానికి అనుగుణంగా రేషన్ షాపుల ద్వారా కేరళ తరహాలో 14 రకాల నిత్యవసర సరుకులనుసరసమైన ధరలకు అందించాలని అన్నారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్యోగాలు వస్తాయని ఎదురుచూస్తున్న యువతకు నిరాశ కలిగి డీఎస్సీ వాయిదా పడిందని, గ్రూప్ వన్, గ్రూప్ టు అగమ్యగోచరంగా తయారైందని ,కోచింగ్ తీసుకున్న యువత అయోమయంలో పడి డబ్బులు పోగొట్టుకొని ఇబ్బంది పడుతున్నారని వెంటనే పోస్టు విడుదల చేయాలని వారు అన్నారు. రాష్ట్రంలో రాష్ట్రంలోని అనేక సమస్యలపై ఈనెల 14వ తేదీ నిర్వహించు ధర్నాలు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

పురుగుమందుల దుకాణాలు తనిఖీ

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం మండలములోని మేడపి,అన్నసముద్రం గ్రామాలలో అంతర్గత తనిఖీ బృందం తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలు దర్శి వ్యవసాయ సంచాలకులు బాలాజీ నాయక్, ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా బాలాజీ నాయక్ మాట్లాడుతూ పురుగు మందుల డీలర్లు అందరూ తప్పనిసరిగా రిజిస్టర్లు మరియు బిల్లు పుస్తకాలు నిర్వహించాలని సూచించారు. ఎవరైనా ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ అమ్మినా, నకిలీ మందులు అమ్మినా కఠిన చర్యలతో పాటు లైసెన్సులు రద్దు చేస్తామని,క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. అందరూ డీలర్లు రేట్లు తెలిపేలా సూచిక బోర్డులు ఉంచాలని సూచించారు. త్రిపురాంతకం మండల వ్యవసాయాధికారి శ్రీమతి కే నీరజ పాల్గొన్నారు.

సీసీరోడ్డుకు శంకుస్థాపన

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండల కేంద్రమైన సంతనూతలపాడు లోని ఆశ్రమం రోడ్డు నందు శుక్రవారం పది లక్షల రూపాయలు వ్యయం గల సీసీ రోడ్డుకు సంతనూతల పాడు మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ రాజ్ ఏ ఈ పి వీరాంజనేయులు ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి ఎన్ ప్రతాప్ కుమార్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఎం పావని తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు మండల టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు రావులపల్లి వెంకట సురేష్ బాబు బిజెపి నాయకులు మన్నంరామారావు టిడిపి నాయకులు మండాడి సతీష్ నల్లగట్ల సుబ్బారావు పంచాయతీ కార్యదర్శి రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

వేస్ట్ పేపర్స్ సేకరణ కుటుంబాలకు డీబీఆర్సీ చేయూత

విశాలాంధ్ర-తాళ్లూరు : వేస్ట్ పేపర్స్ సేకరణ కుటుంబాలకు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో 30 కుటుంబాలకు 15 రకాల వస్తువులను అందజేసారు. డిబిఆర్సీ జిల్లా కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు, సచివాలయ మహిళా సంరక్షణ కార్యదర్శి డి సుశీల, డిజిటల్ అసిస్టెంట్ రవీంద్ర బాబు, గ్రామ పెద్దలు సామియేలు, కోటయ్య, మరియమ్మ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : దోర్నాల మండలం కొర్రప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, దోర్నాల సబ్ యూనిట్ పరిధి లోని గంటవానిపల్లెలో సీజనల్ డిసీజెస్, ఫ్రైడే డ్రై డే,క్యాన్సర్ వ్యాధి అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ రమేష్ బాబు, మలేరియా సూపర్‌వైజర్ కందుల ఇశ్రాయేలు, వైజర్ రాఘవేంద్ర రావు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే పాటించాలని కోరారు.

యూటీఎఫ్ నూతన కార్య వర్గం ఎన్నిక

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం మండల యూటీఎఫ్ నూతన కార్య వర్గ ఎన్నిక గురువారం నిర్వహించారు. ఈ ఎన్నిక స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక విద్యాశాఖ కార్యాలయం ఎదుట యూటీఎఫ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వీరారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరజీవి చెన్నుపాటి లక్ష్మయ్య ఆశయాలను కొనసాగించాలని అన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా కొండా మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి జి తిరిపాలు,ఉపాధ్యక్షుడు సుబ్బారెడ్డి,గౌరవ అధ్యక్షుడు లక్ష్మణా మూర్తి,కోశాధికారి అజీం ఎన్నుకొన్నారు.ఎన్నికల పరిశీలకులుగా నరసింహారావు, బాబుల్ నాయక్,ఎన్నికల అధికారి వెంకట రెడ్డి వ్యవహరించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గోకులం షెడ్లు త్వరగా పూర్తి చేయాలి

విశాలాంధ్ర-టంగుటూరు : ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన గోకులం షెడ్లు పనులను జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జోసఫ్ శుక్రవారం సందర్శించారు. మండలంలో గోకులం షెడ్లు 76 మంజూరు కాగా తొమ్మిది మాత్రమే పనులు జరుగుతున్నాయని వెంటనే లబ్ధిదారులతో మాట్లాడి పని మొదలయ్యేలా నిర్ణీత గడువులోనే పూర్తిచేయాలని సిబ్బందికి తెలిపారు. అనంతరం ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. వారం రోజుల లోపల ప్రతి లబ్ధిదారుడు గోకులం షెడ్లు పూర్తి చేసుకోవాలని లేనిచో సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. ఎంపీడీవో దేవసేన కుమారి అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకట స్వామి ఏపీఓ సుభాషిని ఈసీలు టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలి

- తహసీల్దార్ సీహెచ్ పద్మావతి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : తహసీల్దారు కార్యాలయానికి వచ్చే ప్రజల రెవెన్యూ సమస్యలను సత్వరమే పరిష్కరించాల్సిందిగా సిహెచ్ పద్మావతి సిబ్బందితో అన్నారు. శుక్రవారం ఆమె మెట్టగాడుపాలెంలోని రైతులతో సచివాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కార్యాలయం చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా గ్రామస్థాయిలో సమస్యలను శాంతియుతంగా పరిష్కరించాలన్నారు. గ్రామంలో మహిళలు తహసీల్దార్ పూలమాలలతో ఘనంగా సత్కరించారు. రెవెన్యూ సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం హుండీ ఆదాయం రూ.37,41,594

విశాలాంధ్ర - అద్దంకి : జిల్లాలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం నందు భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను శుక్రవారం దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో లెక్కించగా 37 లక్షల 41 వేల 594 రూపాయల ఆదాయం దేవస్థానానికి సమకూరినట్లు దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ ఎం, తిమ్మా నాయుడు తెలిపారు.

మత్స్యకార భరోసా అందించాలి

- ఏపీ ఫిషర్‌మాన్ కాంగ్రెస్ రాష్ట్ర వైస్ చైర్మన్ కోపనాతి నాగబాబు

- ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలకు మత్స్యకారుల సమస్యలపై వినతి

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె తీరం 970 కిలోమీటర్ల సముద్ర ప్రాంతం మత్స్య సంపద రాష్ట్రంలో నిత్యం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా సముద్రంలో చేపల వేట నమ్ముకుని జీవనం సాగిస్తున్న మత్స్యకారులకు చేపల వేట నిషేధ కాల భృతిని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసి మత్స్యకారులను ఆదుకోవాలని ఏపీ ఫిషర్మెన్ కాంగ్రెస్ రాష్ట్ర వైస్ చైర్మన్ కోపనాతి నాగబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత వైసీపీ ప్రభుత్వం పదివేల రూపాయలు ఇవ్వగా ప్రస్తుత కూటమి ప్రభుత్వం 20000 ఇస్తామని హామీ ఇచ్చి ఉన్నదని ఆయన పేర్కొన్నారు. నవంబర్ 21వ తేదీ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో మత్స్య పరిశ్రమ ఎగుమతుల వల్ల వేల కోట్ల ఆదాయం ప్రభుత్వానికి వస్తున్నప్పటికీ, మత్స్యకారుల పట్ల చిన్న చూపు చూడటం జరుగుతున్నదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని నిలబెట్టిన మత్స్యకారులకు న్యాయం చేయవలసిందిగా కోరుతూ శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి కి ఆంధ్రప్రదేశ్లో మత్స్యకారులకు రావలసిన మత్స్యకార భరోసా మొత్తాలను వెంటనే విడుదల చేయటానికి షర్మిల గళమెత్తి మత్స్యకారులకు అండగా నిలబడి, న్యాయపరమైన మత్స్యకార భరోసాను ప్రభుత్వం చే ఇప్పించేంతవరకు తమ వంతు పోరాటాలు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేసినట్లు నాగబాబు శుక్రవారం తెలిపారు.

రైతులు ఆధునిక పద్ధతులను అందిపుచ్చుకోవాలి

- ఉద్యాన సాగులో అధిక దిగుబడులు సాధించాలి
- న్యూజిలాండ్‌లో ఉద్యాన పంటలను పరిశీలించిన ఎమ్మెల్యేలు ఏలూరి, వేగేశన
- విద్యుత్ శాఖమంత్రి సిమియన్ బ్రౌన్‌తో ప్రత్యేక భేటీ
- విద్యుత్, సోలార్ రంగంపై మంత్రితో చర్చ

- విద్యుత్ శాఖ మంత్రితో భేటీ ...

విశాలాంధ్ర - యద్దనపూడి : రైతులు అత్యాధునిక సాంకేతిక పద్ధతులను అందిపుచ్చుకొని సాగును లాభసాటుగా లాభసాటిగా మార్చుకోవాలని ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, వేగేశన నరేంద్ర వర్మలు అన్నారు. న్యూజిలాండ్ పర్యటనలో భాగంగా శనివారం అక్కడ వివిధ వ్యవసాయ క్షేత్రాల్లో అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయ పరిజ్ఞానంతో రైతాంగం అద్భుత ఫలితాలు సాధించవచ్చు అన్నారు. రైతులు వాతావరణ పరిస్థితులు,పంటలలో తెగుళ్లు వ్యాధులను తెలుసుకునేందుకు ఆధునిక పద్ధతులను అవలంబిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వాలు రైతులకు నూతన యంత్ర పరికరాలు, ఆధునిక పద్ధతులు ఉపయోగించేలా రైతులను చైతన్య చేసి అండగా నిలవాలన్నారు. యువ రైతులు భిన్న సాగు పద్ధతులు అవలంబిస్తూ అద్భుత ఫల సాయం గడిస్తున్నారని తెలిపారు. ఆధునిక యంత్రాలతో సకాలంలో పనులు పూర్తి చూసేందుకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. వ్యవసాయ రంగంలో సాంకేతిక యాంత్రీకరణ అమలు చేస్తుందన్నారు.రైతుల అవసరాలకు అనుగుణంగా పని భారం తగ్గిస్తూ...మరింత సమర్థవంతంగా యంత్రాలు ఉపయోగిస్తున్నారన్నారు. నీటి పొదుపును పాటిస్తూ అవసరాలకు అనుగుణంగా జల వనరులను సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. నీటి నిల్వ విధానాన్ని అమలు చేస్తున్నారని వివరించారు.ఈ సందర్భంగా ఉద్యాన పంటలు కివి, యాపిల్,స్ట్రాబెర్రీ,పియర్స్ కేంబ్రిడ్జ్ లను సందర్శించారు. ఆధునిక యంత్రాలతో సమయ పాలన పంటల అధిక దిగుబడి పై యువరైతులను అడిగి తెలుసుకున్నారు. పంట ఉత్పత్తుల తీరు, పెట్టుబడులు, పంటలకాల పరిమితి,వాతావరణ పరిస్థితులపై ఆరా తీశారు.

న్యూజిలాండ్ విద్యుత్ శాఖ మంత్రి సిమియన్ బ్రౌన్ తో టీడీపీ ఎమ్మెల్యేలు భేటీ అయ్యారు. న్యూజిలాండ్‌లో విద్యుత్ సిస్టం పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ న్యూజిలాండ్‌లో విద్యుత్ రంగం ప్రధానంగా జలశక్తి, భూఉష్ణ శక్తి, పెరుగుతున్న పవన శక్తి వంటి పునరుత్పాదక శక్తిని ఉపయోగిస్తున్నట్లు వెల్లడించారు. విద్యుత్ రంగంలో నూతన సంస్కరణలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. అక్కడ నూతన విద్యుత్ విధానాలు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యేలతో పాటు మన ఆంధ్ర తెలుగు అసోసియేషన్ మద్దుకూరి దిలీప్,టిడిపి న్యూజిలాండ్ కోఆర్డినేటర్ జితేందర్ నిమ్మగడ్డ ,అశోక్ గోరంట్ల తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయులు జవాబుదారీతనంతో

బాలల హక్కులను పరిరక్షించాలి

బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి

విశాలాంధ్ర - ఇంకొల్లు : ఉపాధ్యాయులు జవాబుదారీతనంతో బాలల హక్కులు పరిరక్షించాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాల బత్తుల పద్మావతి తెలిపారు. ఇంకొల్లు మండలంలోని పలు అంగన్‌వాడీలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. చిన్న పిల్లలకు విద్యాబుద్ధులు అందిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలతో గర్భవతులకు బాలింతలకు ముఖాముఖిగా మాట్లాడి రికార్డులను పరిశీలించి ,పోషణ కిట్లు అందించారు. జడ్పీ ప్రైమరీ స్కూలును ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. స్కూలు తరగతి గదులు శుభ్రత లేవని బూజులు పట్టి ఉన్నవని కంప్లైంట్ బాక్స్ మూలన పెట్టారని స్కూలుకి సంబంధం లేనటువంటి వ్యక్తులు స్కూల్ ఆవరణంలో మొబైల్ ఫోన్లు వాడుతూ అధిక ధ్వనితో యూట్యూబ్‌లో పాటలు పెడుతున్నారని ఇన్‌ఛార్జి హెచ్ఎం శాంతి ప్రియపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భోజనం తనిఖీ చేయగా శుభ్రత లేదని విద్యార్థులు భోజనం చేయు ప్లేట్స్ శుభ్రంగా క్లీన్ చేయటం లేదని విద్యార్థులకు రుచికరమైన భోజనం పెట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం జడ్పీహెచ్ హై స్కూల్ ను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ముందుగా విద్యార్థులతో ముఖాముఖిగా సంభాషించి వారి యొక్క విద్యాసామర్థ్యాన్ని, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తరువాత విద్యార్థుల యొక్క హాజరు రికార్డులను పరిశీలించారు. స్కూల్ నందు అధిక మొత్తంలో స్కూల్ డ్రాప్‌ఔట్ విద్యార్థులను గుర్తించారు. ఈ డ్రాప్‌ఔట్ విద్యార్థుల యొక్క సమాచారం అడుగగా ఎటువంటి రికార్డులు లేవని సిఆర్‌పి విద్యార్థుల పట్ల నిర్లక్ష్య వైఖరిని చూపుతుందని గుర్తించారు. అలాగే విద్యార్థులకు ఎటువంటి అవేర్నెస్ క్యాంప్స్ గురించి గుడ్ టచ్ బ్యాడ్ టచ్, బాలల హక్కులు గురించి జీఎంఎస్‌కే ఇప్పటివరకు ఎటువంటి సమాచారంను విద్యార్థులకు క్యాంప్ ద్వారా అందించలేదని సచివాలయం వెల్ఫేర్ సెక్రెటరీ స్కూల్ విద్యార్థుల వెల్ఫేర్ ను చూడట్లేదని వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వారికి మెమోస్ జారీ చేయవలసిందిగా ఎంపీడీవోని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంకొల్లు సిడిపిఓ ఝాన్సీ, నీలిమ డిసి పి.ఓ పురుషోత్తం రావు, సి ఐ వెంకట రమణ,ఏఎస్ఐ అల్లా భాష, అంగన్వాడి సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

సూర్యలంక బీచ్ వద్ద పటిష్ట బందోబస్తు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఈ నెల 15వ తేదీ న కార్తీక పౌర్ణమి సందర్భంగా సూర్యలంక బీచ్‌కి వచ్చే భక్తులకి,పర్యాటకులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు పూర్తి చేశామని రూరల్ సిఐ కె గంగాధర్ పేర్కొన్నారు. 15 మంది గజ ఈతగాళ్లను,మెడికల్ సిబ్బంది, 80 మంది పోలీసు సిబ్బంది పాల్గొంటున్నారన్నారు.

మనస్థాపంతో వివాహిత ఆత్మహత్య

విశాలాంధ్ర - మార్టూరు : కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ వివాహిత గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని జొన్నతాళి గ్రామంలో జరిగింది. స్థానికుల వివరాలు ఇలా ఉన్నాయి. జొన్న తాళికి చెందిన ఇండేల శ్రీలక్ష్మి (36) భర్త అత్తమామలతో కలిసి నివసిస్తుంది. ఈమెకు ఎనిమిది సంవత్సరాల వయస్సు గల కుమార్తె ఐదు సంవత్సరాల కుమారుడు ఉన్నారు. ఇటీవల ఇంట్లో జరిగిన కొద్దిపాటి వివాదానికి మనస్తాపానికి గురైన శ్రీలక్ష్మి గురువారం రాత్రి తమ ఇంట్లో ఉన్న గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. గమనించిన కుటుంబ సభ్యులు మార్టూరులోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండటంతో నరసరావుపేటలోని ఓ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న శ్రీలక్ష్మి అర్ధరాత్రి రెండు గంటల ప్రాంతంలో మృతి చెందగా పోస్ట్ మార్టం అనంతరం శ్రీ లక్ష్మీ మృతదేహాన్ని శుక్రవారం కుటుంబ సభ్యులకు అందజేశారు.

11న కార్మికుల సమస్యల పరిష్కరించాలని ధర్నా

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జేబీ శ్రీధర్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికై జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద జరుగు ధర్నాకు విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జెల్లి భాగ్య శ్రీధర్ పిలుపునిచ్చారు. బాపట్ల భవన నిర్మాణ కార్మికుల సంఘం ఈ నెల11న జరిగే ధర్నాకు సీపీఐ ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని తెలిపారు. సీపీఐ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో జెల్లి భాగ్య శ్రీధర్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును తిరిగి పునరుద్ధించాలని, 3200 క్లైంలు వెంటనే పరిష్కరించాలని, భవన నిర్మాణానికి ఇసుక అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు.అన్ని జిల్లా కేంద్రాల్లో కలెక్టరేట్ కార్యాలయం వద్ద 11వ తేదీన జరిగే ధర్నాలో పాల్గొనాలని సీపీఐ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బక్క వెంకట రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని సీపీఐ కార్యకర్తలు అందరూ ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు మామిడిబత్తుల అశోక్, ఫణీంద్ర పాల్గొన్నారు.